సంపుటం 12 సంచిక 26

రిజిస్టరు నం H. 46 స్థాపితం 1925

గోలకొండపత్రిక

28 — 1 — 1959 హైదరాబాద్ బుధవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు
7 నయాపైసలు

ఖమ్మంలో కలరా వ్యాధి తగ్గుదల

ఖమ్మం, జనవరి 27

కొంతకాలంనుండి ఇక్కడ వ్యాపించిన కలరావ్యాధి తగ్గినది. ఈవ్యాధి ఉధృతంగా ఉన్నందువల్ల మూసివేయబడిన విద్యాసంస్థలన్నీ తిరిగి తెరవబడినవి. ప్రభుత్వం మునిసిపాలిటీ స్థానిక మెడికల్ ప్రాక్టీషనర్లు ఈ వ్యాధి నిర్మూలనకై కలసి కట్టుగా చేసినకృషి విజయవంతమైనదని గడచిన మూడు రోజుల్లో ముప్పది వేల మందికి కలరావ్యతిరేక టీకాలు ఇవ్వబడినవని జిల్లా వైద్యాధికారి తెలిపారు. వంద మందికి ఈ వ్యాధి సోకగా 15 గురు చనిపోయారు.

క్రికెట్ టెస్ట్‌లో హైదరాబాదుకు నాయకత్వం

హైదరాబాద్, జనవరి 27

ఇక్కడ జనవరి 30 నుండి వెస్ట్ ఇండీస్ జట్టుతో ప్రారంభమయ్యే మూడు రోజుల క్రికెట్ టెస్ట్ మ్యాచులో హైదరాబాద్ జట్టుకు గులామ్ అహ్మద్ నాయకత్వం వహించగలరు.

హైదరాబాద్ టీములో ఈక్రింద అటగాళ్ళుంటారు. గులామ్ అహ్మద్ (కాప్టెన్) ఇ. వి. ఐజారా, వైసింహా, ఎ. టి. అహ్మద్, కృష్ణారావు, వెంకటరాంపు (వికెట్ కీపర్) నాయర్, కృష్ణమూర్తి, ఎఫ్ యెస్ కిన్, వైరామ్, రామకృష్ణ, పన్నెండవ అటగాడు మోహన్ అలి రిజర్వులో పద్మనాభన్, వాలీద్ ఖాన్.

101018

ఇండో-పాక్ సరిహద్దు ప్రాంతాలలో శాంతిభద్రతల పరిపోషణ

శీతలయుద్ధం కరిగిపోవాలి

మికోయాన్ నివేదిక ఇందుకు కొంత ఆశాజనకంగా ఉందని కృశ్చేవ్ ప్రస్తావన

మాస్కో, జన 27

"మికోయాన్ నివేదిక ప్రకారం రష్యా అమెరికా సంబంధాల్లో కొంత శీతల పడలి పరిస్థితి అనుకూలపడవచ్చునన్నట్లుగా తెలుస్తున్నది. ఇందుకే మాకు చేతనైనంతగా పనిచేస్తున్నాం. శీతల యుద్ధవాతావరణాన్ని కరిగించాలని కోరుతున్నాం- కాని పాశ్చాత్య రాజ్యాలు మరింత గడ్డకట్టించదలిస్తే మేమూ అంతకన్నా గడ్డకట్టించగలం. ఏమైనా నేను ఆశావాదిని" అని గతరాత్రి భారతరాయబార కార్యాలయంలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ విందులో పాల్గొన్న రష్యా ప్రధాని కృశ్చేవ్ అన్నాడు.

కృశ్చేవ్ ప్రస్తావించినదంతా బెర్లిన్ సమస్యపైనే. భారత రాయబారి శ్రీ కె.పి.ఎస్. మీనన్ రష్యానాయకులకు టోస్టు ప్రతిపాదించాడు. కృశ్చేవ్ బెర్లిన్ సమస్యపై ఎంత విభిన్నాభిప్రాయాలు కలిగి ఉన్నవారైనా యీ విందులో బ్రిటిష్ రాయబారితో, పశ్చిమ జర్మనీ రాయబారితో చాలకులాసాగా మాట్లాడుతూ చలోక్తులు విసురుతూ గడిపాడు.

పశ్చిమ జర్మనీ రాయబారి హెర్ బ్రాల్‌ను ఎదురుగా నిలువబడి కృశ్చేవ్ ప్రసంగిస్తూ "మనం శాంతిసంధి కుదుర్చుకోడం మంచిది" అన్నాడు. దానిపై బ్రాల్ పరిహాసకమైన పరుషములుండాలని పేర్కొన్నాడు- మీరుచెప్పినవి మాకు మేము చెప్పినవి మీకు పరిహాసకంగా కనిపించడం లేదు. పశ్చిమ జర్మనీ యుద్ధానికి తయారవుతున్నది అని కృశ్చేవ్ అన్నాడు. ఒకప్పుడు ఒక బ్రిటిష్ ప్రముఖుడు కృశ్చేవ్ యుద్ధానికి భయపడుతున్నాడన్నాడు. నిజమే మనఃపరిస్థితి సౌష్ఠవంగా సమగ్రంగా పరిగా ఉన్నవాడెవడైనా యుద్ధానికి భయపడవలసిందే. ఆత్మహత్య చేసుకొనేవాడు జీవితానికి భయపడి చేసుకుంటాడు. జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కొనేవాడికి ఆత్మహత్యతో పనిలేదు- యుద్ధంయీనాడు ఆత్మహత్యా సదృశం అని కృశ్చేవ్ పేర్కొన్నాడు-

ప్రాచ్య పాశ్చాత్య దేశాల మధ్య యిప్పటికీ అవిశ్వాసమే వ్యాపించి తెరవలె ప్రేలాడుతున్నదని కృశ్చేవ్ అన్నాడు- చేతిలో దండం పట్టుకొని రహస్యంగా బొడ్లో కత్తిదోపుకొని పాశ్చాత్యరాజ్యాలు మాట్లాడుతుంటే విశ్వాసం ఎలా పుడుతుంది అని ఆతడు ప్రశ్నించాడు-

టోస్టు ప్రతిపాదిస్తూ శ్రీ మీనన్ భిన్నరీతి మాసాంతంలో రష్యా అధ్యక్షుడు వొరొషిలోవ్ భారతదేశ పర్యటనకు వెళ్ళనున్న విషయం పేర్కొన్నారు- ఇండియా రష్యాలమధ్య సౌహార్ద సంబంధాలను గురించి రష్యా ఆర్థిక సాయాన్ని గురించి శ్రీ మీనన్ ప్రసంగించారు-

విందుకు కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ కూడా హాజరయ్యారు-

విందు అనంతరం పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ అడినోవర్ జర్మన్ల ప్రతినిధిగానే వ్యవహరిస్తున్నారని హెర్ బ్రాల్ కృశ్చేవ్‌తో అన్నాడు- ఆతడు పశ్చిమ జర్మన్ల ప్రతినిధి కాని తూర్పు జర్మన్ల ప్రతినిధికాడు అనగా బ్రాల్ అడినోవర్ తూర్పు జర్మన్లకు కూడా ప్రతినిధియే అన్నాడు- ఆ అభిప్రాయంతో కృశ్చేవ్ ఏకీభవించలేదు- అందుకు హెర్ బ్రాల్ ఎన్నికలుపెట్టి తేల్చుకుందాం అని సూచించాడని తెలుస్తున్నది-

కొన్ని నెలల తర్వాత నిన్న మళ్ళీ యీ విందు సందర్భంగా కృశ్చేవ్ బహిరంగ ప్రసంగం చేశారు.

పాకిస్తాన్ కాల్పుల విషయమై కేంద్రం జోక్యానికి అభ్యర్థన

కాంగ్రెస్‌నువీడి కొత్త పార్టీని నెలకొల్పండి

నెహ్రూను తారాసింగ్ విజ్ఞప్తి

అమృతసర్, జనవరి 25

కాంగ్రెసునువీడి కొత్తపార్టీనినెలకొల్పి "దేశాన్ని రక్షించవలసిందని" ప్రధాని నెహ్రూకు మాస్టర్ తారాసింగ్ విజ్ఞప్తిచేశారు.

ఆయనలా చేయకుంటే ఆయూబ్ ఖాన్‌లాటివారు అధికారాన్ని వశపర్చుకోవచ్చునని లేకపోతే అలజడి ఏర్పడవచ్చునని ఆయనన్నారు.

కాంగ్రెస్ చనిపోతున్నదని, ఐతే ప్రతివిషయాలు దానిని పూర్తిగాచంపలేకపోతున్నవనిఆయనన్నారు- కాంగ్రెసు ఆశయలక్ష్యాలు మంచివేననీ, అయితే అవి అమలుజరపబడటం లేదనీ ఆయన అన్నారు. పార్టీలో ప్రేళ్లు పాతుకొనిపోయిన అవినీతిని ఏ నాయకుడూ తొలగించలేకపోతున్నాడు. శ్రీ శేఖర్ కూడ అలా చేయలేకపోయారు.

కాంగ్రెసును వీడటంద్వారా ఒక్క నెహ్రూ మాత్రమే అలా చేయగలరన్నారు.

బీద ప్రజల జీవనస్థాయి అభివృద్ధికి కృషి

అకౌంటెంటు జనరల్ శ్రీ ఎస్. రామయ్య వివరణ

హైదరాబాద్, జన 27

రాష్ట్ర అకౌంటెంటు జనరల్ శ్రీ ఎస్. రామయ్య ప్రస్తుతంపరిపాలనను కొనసాగిస్తున్న మధ్య తరగతివారు బీదప్రజల జీవనస్థాయిని అధికంచేయాలని కృతనిశ్చయులయినారని నిన్నసివిల్ అకౌంట్స్ ఆడిట్ సంఘవార్షికోత్సవాల సందర్భంగావసంగిస్తూఅన్నారు.

సోషలిస్టు వ్యవస్థ సమాజాన్ని నిర్మించాలనికృతనిశ్చయులమైనాము. ఎట్టి అభివృద్ధిలోనైనా బీద ప్రజలే ఎక్కువ భాగాన్ని పొందగలరన్నారు. మన దేశాన్ని మన ప్రజలే ప్రజాస్వామ్య పథంలో పరిపాలిస్తున్నారనీ, వారికి మన సమస్యలు తెలుసుననీ ఆయనన్నారు.

డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ శ్రీ కె. బి. లక్ష్మీనరసింహశాస్త్రి కూడ ప్రసంగించారు- సంఘ అధ్యక్షుడు శ్రీ బి. కె- మిశ్రా నేడు ప్రభుత్వోద్యోగుల సమస్య బ్రతకడానికి శాపలసింది సంపాదించడమేనని అన్నారు.

అంతకుముందు శ్రీ కె. కిషన్ వర్మ అకౌంటెంట్ జనరల్‌కు పూలమాల వేశారు. కార్యదర్శి శ్రీ ఆర్. ప్రభాకరరావువార్షికనివేదికను చదివారు- సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణమాచారి వందన సమర్పణ చేశారు.

ప్రధాని నెహ్రూతో అస్సాం తదితర ప్రాంతాల కొండ తెగల నాయకుల భేటి

కొత్తఢిల్లీ, జనవరి 27

సరిహద్దు ప్రాంతాలపై పాకిస్తాన్ నిరంతరం కాల్పులు జరుపుచుండటంవల్ల ఏర్పడుచున్న పరిస్థితిని భారత ప్రభుత్వం గమనిస్తూనే ఉన్నదని ఈ సందర్భంగా అవసరచర్యలు తీసుకొనబడగలవని కొండతెగల నాయకులకు ప్రధాని నెహ్రూ వివరం చేసినటుల తెలుస్తున్నది.

అస్సాం ఉపమంత్రి లాల్ సింగ్ థైరిమ్ ఈ కొండ తెగల నాయకులు భారత ప్రధానితో జరిపిన సమావేశంలో పాల్గొన్నారు. సరిహద్దుకాల్పుల నివారణకు కేంద్రం తగుజోక్యం తీసుకొనాలని కోరారు.

ప్రధానినెహ్రూ ప్రభుత్వం సరిహద్దు ప్రాంతాలలో శాంతి, స్థిమితత్వమును నెలకొల్పుటకు ఆతురతగా ఉన్నదని ఈ విషయాన్ని ఆలోచిస్తున్నదని తెలిపారు. అస్సాంలోని మిజోతెగ ప్రతినిధి లాల్ మాలియా కొండ ప్రాంతాలలో ప్రభుత్వం ఎక్కువగా విద్యా సాంకేతిక సంస్థల తెరువాలనికోరారు. మణిపూర్ త్రిపురాల కొండతెగల నాయకులు ఈ ప్రాంతపు మండల సమితులకు ప్రభుత్వం ఎక్కువ అధికారాల ఇవ్వాలని అభ్యర్థించారు. కాశ్మీరులోని కార్గిల్ అండమాన్ నికోబార్ దీవుల కొండతెగల ప్రతినిధులు ఈ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు ప్రధానికి నివేదించారు. నెహ్రూను కలసిన వారిలోని కోబార్ దీవులలోని జావా తెగకు ప్రాతినిధ్యం వహించిన పధ్నాలుగేండ్ల బాలుడు చెంగప్పగలడు- రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా భారత రాజధానికి ఈ కొండతెగల నాయకులు వచ్చారు.

రైల్వే బడ్జెటు

కొత్తఢిల్లీ, జనవరి 27

1959-60 సంవత్సరపు రైల్వే బడ్జెటును లోకసభలో రైల్వేల మంత్రి జగజీవన్ రామ్ ఫిబ్రవరి 18 వ తేదీన ప్రతిపాదిస్తారు.

అధికార భాషపై పార్లమెంటరీ రిపోర్టు గూడా పార్లమెంటు యొక్క ఈ బడ్జెటు సమావేశంలో ప్రతిపాదింపబడుతుంది- లోకసభ ఈ రిపోర్టును చర్చించగలదు.

పశ్చిమపాకిస్తాన్‌లో మిగులుభూమి

లాహోర్, జనవరి 27

పశ్చిమ పాకిస్తాన్ పాక్ ప్రభుత్వం తలపెట్టే భూ సంస్కరణలు అమలు పరచబడిన 18 లక్షల ఎకరాల నేద్య యోగ్యమైన భూమి భూములు లేని వారికి ఇచ్చుటకు లభించగలదని అంచనా వేయబడినది.

స్వాతంత్ర్య పోరాటములో అసువులబాసిన వీరుల సంస్మరణార్థం జనవరి 30 న ఉదయం 11 గంటలకు ఢంటనగరాలలో రెండు నిముషాలు నిశ్శబ్దం పాటించ బడగలదు.

పచ్చి వెలగకాయ వంటి ఇరాక్ సమస్య

కరాచీలో బగ్దాదుకూటమి రాజ్యాల మంత్రిమండలి సమావేశంలో చర్చలు

కరాచీ, జన 27

బగ్దాద్ కూటమి రాజ్యాల మంత్రిమండలి సమావేశం నిన్న ప్రారంభమయింది. రహస్యంగా జరిగిన యీ సమావేశంలో మధ్యప్రాచ్యరాజకీయ పరిస్థితిని గురించి చర్చలు జరిగినట్లు కూటమికొత్త కార్యదర్శి ఎం.ఓ ఏ జేగ్ [పాకిస్థాన్] చెప్పాడు.

చర్చలలోప్రధానవిషయం ఇరాక్ సమస్యఅనీ బగ్దాద్ కూటమినుండి ఇరాక్ వైదొలగేందుకు సాయపడేటట్లు ఏ చర్యనూ తీసుకోవడానికి ఆతురత మాత్రం తెలుపబడలేదనీ సమావేశానికి చెందిన వర్గాల ద్వారా తెలుస్తున్నది. బగ్దాద్ కూటమి నుండి ఇక వెళ్ళిపోవడానికి ఇరాక్ ప్రయత్నించకుండా ఉండగలదన్న ఆశతో ద్వారాలన్నీ తెరవి ఉంచబడినవని ఒక ప్రతినిధి అన్నాడు బగ్దాద్ కూటమి కార్యాలయాన్ని దస్తూలనూబగ్దాద్ నుండి తీసుకువెళ్ళడానికి కూడ ఉద్దేశిస్తున్నామని జేగ్ ఇరాక్ ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాశాడు; బహుశా త్వరలో జవాబు రాగలదని భావిస్తున్నట్లాతడు తెలిపాడు.

నిన్న ప్రారంభమయిన ఈ బగ్దాద్ కూటమి మంత్రిమండలి సమావేశం 4 గంటలపాటు సాగింది.

ప్రారంభ సమావేశానికి 200మంది అహూతులు హాజరయ్యారు. ఆసమావేశం అనంతరం రహస్య చర్చలు ప్రారంభమయ్యాయి.

గత ఆరునెలల కూటమి నివేదిక మీద మొదట్లో చర్చలు జరిగాయి. సాయంత్రపుసమావేశంలో ఎకనమిక్ కమిటీ ప్రతిపాదించిన రెండునివేదికలు సమీక్షించబడినాయి.

కొత్తపార్టీలో మరో 25మంది చేరవచ్చు

డా॥ చెన్నారెడ్డి వివరణ

విజయవాడ, జన 27

41 మంది కాంగ్రెసు శాసనసభ్యులే గాక, స్వతంత్రులు, సోషలిస్టులు ఇతర పార్టీలకు చెందిన మరో 20 లేక 25 మంది శాసనసభ్యులు కొత్తపార్టీలో చేరవచ్చునని డా॥ ఎం. చెన్నారెడ్డి అన్నారు.

30 మంది సభ్యులుగల స్టీరింగ్ కమిటీలో శ్రీయుతులు బొమ్మకంటి సత్యనారాయణరావు, గొలుచున్న, జాగర్లమూడి చంద్రమౌళి, కందుల ఓబులరెడ్డి, ఎస్. కె. బి- కృష్ణావతారం, టి- హయగ్రీవాచారి, త్రిపురాన రాఘవదాస్, జితేకేశవరెడ్డి, డి. హనుమంతరావు, జి- రామలింగం, డా॥ ఎ. బి- నాగేశ్వరరావు, డా॥ టి-బి- ఎస్. చలపతిరావు, గోకా రామలింగం, చీకటి పరసురాం నాయుడు. ఉన్నారు.

జపాన్ విదేశాంగ విధానం

తటస్థంగా ఉండరాదని ప్రధాని విదేశాంగ మంత్రులు

టోకియో, జనవరి 27

జపాన్ తటస్థంగా ఉండరాదని స్వతంత్ర ప్రజాస్వామిక దేశాలతో సన్నిహితంగా సహకారాన్ని నెరపాలని జపాన్ నాయకులు కోరారు—

జపాన్ పార్లమెంటులో ప్రధానికిషి విదేశాంగమంత్రి ఫుజియామా చేసిన ప్రకటనలలో దూరప్రాచ్య దురాక్రమణ వ్యతిరేక ఒప్పందం జపాన్‌కు భద్రతను చేకూర్చగలదన్న వారన పరికాదన్నారు.

జపాన్ తటస్థంగా అంతర్జాతీయ వ్యవహారాలలో వ్యవహరించాలనడం జపాన్‌ను ఏకాకిగాచేసి కమ్యూనిస్టు శిబిరంలోకి తోడ్చగలదని వీరు అభిప్రాయపడినారు

ఆకాశంలో విద్యున్నాలలు

సూరత్, జనవరి 27

రిపబ్లిక్ దినోత్సవసందర్భంగా ఇక్కడ ఆకాశాన్నే విద్యున్మయం చేశారు. ఇలా ఆకాశాన్ని అలంకరించడం ఇదొక వినూత్న ఎలక్ట్రిక్ లైట్లుకొన్ని గాలిపటాల సాయంతోఆకాశంలోకి పంపబడి అక్కడవాటికి వేలాడదీయబడి చూపరులకు విందొదార్చాయి.

కార్మిక సంక్షేమానికి, ఇతోధికకృషికి హామీ

హైదరాబాదు ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షునిగా జి. సంజీవరెడ్డి ఎన్నిక

హైదరాబాద్, జనవరి 27

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు హైదరాబాదుశాఖ అధ్యక్షులుగా జి. సంజీవరెడ్డి తిరిగి ఎన్నికయ్యారు.

జి. వెంకటస్వామి ఎం- ఎల్- ఏ- వీరి పేరును ప్రతిపాదించగా టి- అంజయ్య బలపరచారు.

ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు పి- రంగారెడ్డి, పూర్వహైదరాబాద్ ప్రభుత్వ మాజీడిప్యూటీమంత్రి ఎమ్- ఎస్- రాజలింగం ఐ-ఎన్-టి-యు-సి- వర్గాలలో ఐక్యత సాధింపబడినందుకు అభినందనల తెల్పుతూ ప్రసంగించారు.

ఐ-ఎన్-టి-యు-సి- హైదరాబాదు శాఖకు జి- వెంకటస్వామి ఎం-ఎల్-ఏ- ఆర్- బాబు ఉపాధ్యక్షులు ఎమ్-ఎ- రషీద్ మునిసిపల్ కౌన్సిలర్ ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికయ్యారు కె- సుదర్శన్ ఎం-ఎల్-ఏ- సహాయ కార్యదర్శిగాను నలుగురు ఆర్గనైజింగ్ కార్యదర్శులు 15 గురు సభ్యుల కార్యవర్గం ఎన్నికయినది. ఈ ఎన్నికల తతంగమంతా ఏకగ్రీవంగా పోటీలేకుండా నడచినది.

ముఖ్యమంత్రి హైదరాబాదు ఐ-ఎన్-టి-యు-సి- లో విభేదాలు సమసి ఐక్యత ఏర్పడినందుకు తమ ప్రశంసల తెలిపారు. ఇప్పుడు పూర్వంకన్నా సమర్థవంతంగా ఐ. ఎన్. టి. యు. సి. కార్మిక సంక్షేమానికి కృషి చేయగలుగుతుందని ఈ సంస్థ చేయవలసినది గూడా చాలా కలదని ఇది కార్మికులకు ముఖ్యంగా రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ సింగరేణి బొగ్గు గనుల కార్మికులతో సాన్నిహిత్యాన్ని వృద్ధిచేసుకోవాలని సలహా ఇచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు పిడతల రంగారెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య ఢిల్లీలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు కార్యదర్శుల సమావేశం జరుగగా కాంగ్రెసు మరియు ఐ. ఎన్. టి- యు- సి- సంబంధాల నిర్వచిస్తూ ఒక విధానాన్ని రూపొందించాలని శ్రీ గుల్జారీలాల్ నందా తదితర నాయకులు కోరారని రాష్ట్ర స్థాయిలో గూడా అట్టి విధానం రూపొందింపబడవలెనన్నారు- ఆంధ్ర తెలంగాణాలలోని ఐ- ఎన్- టి- యు- సి- సంస్థలు ఏకం కావాలని రాష్ట్ర కాంగ్రెస్ ఐ- ఎన్- టి- యు- సి- ల మధ్య సన్నిహితత్వాన్ని నెరపుటకై ఒక సంధాన సంఘాన్ని నెలకొల్పడం సముచితమని అన్నారు-

ఎమ్- ఎస్- రాజలింగం గూడా జి- సంజీవరెడ్డి ఐ. ఎన్- టి-యు-సి- అధ్యక్షునిగా ఎన్నికయినందుకు తమ అభినందనల తెలిపారు— శ్రీ సంజీవరెడ్డి సమాధానమిస్తూ తాము కార్మిక సంక్షేమానికై తమ పూర్తి కాలాన్ని వినియోగింపగలమన్నారు-

ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా ఎన్నుకోబడినవారు:-

ఎ- నాయుడు, ఎస్. రామస్వామి, ఎ. ఆర్. వీరాస్వామి, మన్‌జిత్ సింగ్, కార్యవర్గ సభ్యులు:-

టి. అంజయ్య ఎ. నిజామ్, ఎస్- ఎమ్. హెచ్. నషి, అప్పారావు హాబిల్ జేగ్, ఎ- వెంటయ్య, అర్జున్ సింగ్, ఎస్. నారాయణరెడ్డి, డి. అచ్యయ్య, ఎ- రామస్వామి, జి- కన్నయ్యలాల్, ఫక్రూద్దీన్, దిలేర్ ఖాన్, సి- హెచ్- జబూరావు, ఎమ్- నరసింహారెడ్డి-

ఢిల్లీలో ఇంజనీరింగ్ కాలేజీకి శంకుస్థాపన

డిండర్ డ్యూక్ ప్రిన్స్‌ఫిలిప్‌చే

న్యూఢిల్లీ, జనవరి 27

ఎలిజబెత్ రాణి భర్త ఎడింబరోడ్యూక్ నేడు రాజధానిలో ఒక ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపనం చేశారు. ప్రణిషు సహాయంతో భారతప్రభుత్వం దీన్ని ఏర్పాటు చేస్తున్నది.

న్యూఢిల్లీకి 10 మైళ్ళదూరంలోగల జియాసరాయి గ్రామంలో జరిగిన యీ ఉత్సవానికి అనేకమంది ప్రజలు హాజరైనారు-

ఎడింబరోడ్యూక్ యీసందర్భంలో ప్రసంగిస్తూ ఇంజనీర్, సైన్సులతిస్తు భారతదేశ వస్తు వభివృద్ధికి పరిశోధనలుచేసే శాస్త్రవేత్తలంటే ఎక్కువగా పాటుపడుతాదన్నారు.

చాలకాలంగా తానెవ్వడూ శంకుస్థాపనలు చేయలేదని ఆయనన్నారు.

ఎన్. సి. సి. కేడెట్ల విన్యాసాలు

నెహ్రూచే వందన స్వీకారం

న్యూఢిల్లీ, జనవరి 27

ప్రధానినెహ్రూ నేడిక్కడ కేడెట్ కోర్ ర్యాలీకి అధ్యక్షతవహించి వారి పెరేడ్ వందనాన్ని స్వీకరించారు. 100 మంది బాలికలతోసహా 444 గురు ఎన్. సి. సి. కేడెట్లు యీ పెరేడ్‌ను నిర్వహించారు.

90 నిమిషాలపాటుసాగిన ఆర్యాలీ సందర్భంలో సంగీత వాద్యాలు, డిల్లు ప్రదర్శనలు ముస్సగు అనేక అంశాలను ప్రధాని, యితర పెద్దలు, సైనిక అధికారులు, విదేశీ ప్రముఖులు తిలకించారు.

వివిధపోటీలలో గెలుపొందినవారికి శ్రీ నెహ్రూ బహుమతుల్ని పంచిపెట్టి వారిని అభినందించారు.

రక్షణ మంత్రి శ్రీ వి. కె కృష్ణ మీనన్, సైనిక, నావికా, వైమానిక దళాధిపతులు ఘానా, సిలోన్, బ్రిటన్ కేడెట్లుకూడ హాజరైనవారిలో గలరు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్.

పృథ్వీరాజ్ కపూర్ సమర్పించు

ఆఖరి నాటకము.

"పైసా"

ఎగ్జిబిషన్ థియేటర్‌నందు నేడు రాత్రి 9 30 ప్రారంభము.

రేట్లు: రు. 10, 5, 3, 2, 1.

ఎగ్జిబిషన్ సెంటర్ గేటువద్ద అడ్వాన్స్‌బుకింగ్ కలదు.

ఈ నాటకమునకు ప్యాసులు, సీజన్ టికెట్లు చెల్లవు.



రిపబ్లిక్ ఉత్సవ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్రగవర్నర్ భీమసేన సచార్ సైనిక వందనాన్ని స్వీకరిస్తున్న దృశ్యం.

బస్సు బోల్తాపడి 5 గురి మృతి

శాంటియాగో, జన 26

గత శుక్రవారం శాన్‌కోస్, వినాడెల్ మార్ మధ్య ప్రయాణీకుల బస్సు సముద్రంలో పడటంవల్ల ఐదుగురు చనిపోయారు. 26 మంది గాయపడినారు.

ఐక్య కాంగ్రెసు నుండి వైదొలగ నిర్ణయం

శాసన సభ్యులు బొజ్జా అప్పల స్వామి,బత్తినసుబ్బారావుగారలు

కాకినాడ, జన 27

తూర్పు గోదావరి జిల్లా రిపబ్లికన్ పార్టీ ప్రతినిధుల సమావేశము యిటీవల రాజోలుతాలూకా మామిడిపల్లిలో జరుపబడినది. వివిధ తాలూకాలనుండి సుమారు 2 వందల మంది ప్రతినిధులు సభలో పాల్గొనిరి. సభకు శ్రీ బొజ్జా అప్పలస్వామి [ఎం.ఎల్.ఏ.] అధ్యక్షత వహించిరి,జిల్లాఅధ్యక్షులుగ శ్రీ బొజ్జా అప్పలస్వామి. ప్రధాన కార్యదర్శిగ శ్రీ కాలే రామస్వామిగార్లను ఏకగ్రీవంగ ఎన్నుకొనిరి. 21 సభ్యులతో సారథ్య సంఘం నియమింపబడినది.

ఆంధ్ర ప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ ప్రముఖ నాయకులు శ్రీ వి. కె. జగన్నాథం, రిపబ్లికన్ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గసభ్యులు శ్రీ వి- బసవయ్యగార్ల అకాల మరణములకు హృదయపూర్వకమైన సానుభూతి ప్రకటిస్తూ వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించడమైనది-

శాసనసభలోని జిల్లా షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ అభ్యర్థులు శ్రీయుతులు బొజ్జా అప్పలస్వామి. బత్తిన సుబ్బారావుగార్లు యునైటెడ్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నుండి బయటికివచ్చి ప్రతిపక్షంలో "రిపబ్లికన్" గ్రూపుగ వ్యవహరించాలని మరో తీర్మానం ఆమోదించబడింది. ప్రభుత్వ లంకభూములు, దేవస్థానము భూములన్నియు బహిరంగ వేలములు లేనివద్దతిని గ్రామములోని వ్యవసాయము వృత్తిగాగల ఎస్. ఎల్. సి. సొసైటీలకు తక్కువ రేట్లకు కౌలు పద్ధతిని యిప్పించవలసినదిగ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమువారిని కోరుతూ మరో తీర్మానం చేయబడింది. నిరుపేదలకు ప్రభుత్వమునకు సంబంధించిన భూమిని ఒక్కొక్కరికి 5 ఎకరములచొప్పున ఉచితపట్టాలు యిప్పించవలసినదిగ కోరుతూ వేరొక తీర్మానము చేయబడింది.

చిరకాలము నుండి ప్రభుత్వపు పారంలోకు పుంతలలో నివసించుచున్న షెడ్యూల్డు తరగతుల నివేశ స్థలములకు పట్టాలు యిప్పించవలసినదిగా మరోతీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

తాండూర్ రాతి కార్మికుల సమ్మెవిరమణ

హైదరాబాదు, జనవరి 27

వారంరోజులనుండి కొనసాగిస్తున్న సమ్మెను 5 వేల తాండూర్ క్వారీ కార్మికులు మొన్న విరమించారు. ప్రాంతీయ లేబర్ కమిషనర్ (మదరాన్) వీరి వివాదాన్ని మధ్యవర్తిత్వానికి నివేదించ అంగీకరించారని ఆ హామీపైనే ఈ సమ్మె విరమింపబడినదని తెలుస్తున్నది. జనవరి 17 నుండి వేతనాల హెచ్చింపు బోనస్ కొరకై వీరు సమ్మె సాగిస్తున్నారు.

శాస్త్ర ప్రయోజనాల్ని దుర్వినియోగపర్చరాదు

శ్రీ జయప్రకాశ్ విజ్ఞప్తి

పాట్నా, జన 26

శ్రీజయప్రకాశ్ నారాయణ నిన్న ఇక్కడ పాట్నా విశ్వవిద్యాలయ సోషియాలజీ అసోసియేషన్‌కు ప్రారంభోత్సవంచేస్తూ శాస్త్ర శక్తిని మానవుడు దుర్వినియోగం చేయరాదన్నారు. ప్రస్తుతం శరవేగంతో సాగుతున్న యాంత్రీకరణను నిలిపివేయకుంటే మానవుని పరువుప్రతిష్ఠలు మంటకలసిపోతాయన్నారు.

శాస్త్రం కొన్ని సమస్యల్ని పరిష్కరించడానికి తోడ్పడాలనీ అది సృష్టించిన సమస్యలు వివాదాలను నివారించకుంటే మానవజాతికే ప్రమాదకరమనీ ఆయనన్నారు.



బ్రాంచి ఆఫీస్
3560, కింగ్స్‌వే, సికింద్రాబాద్

విళంబి సం॥ పుష్య కృష్ణ॥ చవితి రా 7-23 పూర్వ ఉ 9-11 పా 4-2 మొ: 5-33 వరకు. (శాలివాహన శకము: 8-11-1880) 1959 జనవరి 28 బుధవారము.

సత్యాగ్రహము

"ఇప్పటి సత్యాగ్రహము కరుణ ప్రధానమైనదిగా నుండవలెను. ఎదుటి వారి పట్ల మన హృదయములో ద్వేషము లేకపోవుటతోనే సరిపోదు; ఇపుడు వారియెడ మన హృదయములో ప్రేమ, కరుణ నిండియుండుట అత్యంతావశ్యకమై యున్నది. "సత్యాగ్రహము" అను శబ్దము వినుటతోడనే సర్వులకు సంతోషము కలుగునట్లు నేటి సత్యాగ్రహ స్వరూపముండవలెను."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జనవరి 28 బుధవారము

ఉన్నతవిద్య-కొన్ని సమస్యలు

కేంద్రవిద్యా సలహాసంఘ సమావేశముయీసారి మద్రాసులో జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షతవహించుచు తగినప్రతిభ లేనివారు ఉన్నత విద్యాసంస్థలలో ప్రవేశించుచున్నారనియు, అందువలన ప్రతిభా సంపద కలవారికి అవకాశాలు నిరాకరింపబడుటయే కాక, దేశానికి తగిన ప్రయోజనము కలుగుటలేదనియు ఉద్ఘాటించినారు. ఈ ఉద్ఘాటన గమనించదగియున్నది.కొన్నివారాల క్రిందట ఢిల్లీలోని మరొకసమావేశములో ప్రసంగించుచు, శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ గారు ఇటువంటి అభిప్రాయాలనే వెల్లడిచేసియుండిరి.

ఈ సందర్భమున డాక్టర్ శ్రీ మాలిగారి ఉపన్యాసములోని క్రిందిసంగతులు గమనించదగియున్నవి. ".....ఈనాడు మనకళాశాలలలోను, విశ్వవిద్యాలయాలలోను ఎంతయోధనము, మానవసంపద వృథాయై పోవుచున్నది. ఉన్నతవిద్యకు ఏమాత్రము అర్హులుకానివారిమీద, అసలే లోటుగానున్నమనడబ్బు వ్యర్థమై పోవుచున్నది..... ఉన్నతవిద్యకు కావలసిన యోగ్యతలలో ప్రధానమైనవి శక్తిసామర్థ్యాలు" అని తెలిపియున్నారు. ఉన్నత విద్యాసంస్థలో ప్రవేశమునుగూర్చి ప్రస్తుతము అనుసరించుచున్న విధానములో మార్పు రావలసిన ఆవశ్యకతకలదు. విశేషించి,సాంకేతిక విద్యాసంస్థలో ప్రవేశమును గూర్చిప్రత్యేక శ్రద్ధను వహించవలసినఅవసరముకలదు. కేంద్రవిద్యా సలహాసంఘము యీ విషయమును సమగ్రముగా ఆలోచించి, విశ్వవిద్యాలయాలకు, రాష్ట్ర విద్యాశాఖలకు కొన్నిసూచనలు గావించినది. ఉన్నతవిద్యాసంస్థలలోప్రవేశముకొంతపరిమితము గావించి, ప్రతిభావంతులకు స్థానము కల్పించవలెనని కేంద్ర విద్యాసలహా సంఘముచేసిన నిర్ణయము గమనించదగియున్నది

దేశసంపదను జాతిఅభివృద్ధి కొరకు వినియోగించుకొనుట కొరకు యీనాడు బ్రహ్మాండమైన ప్రయత్నాలు జరుగుచున్నవి. ఇంతవరకు తెలుసుకొనబడక, అజ్ఞాతముగా నున్న దేశసంపదను గుర్తించి, దానిని ఉపయోగపరచుకొనుటకు బ్రహ్మాండమైన కృషి జరుగుచున్నది. నీటి వనరులను, గనులను, విద్యుచ్ఛక్తిని, వివిధ పారిశ్రామికావకాశాలను అన్వేషించి, జాతిసంక్షేమ ప్రణాళికల అమలుకొరకు వానినిఉపయోగించుకొనుటకు అపారమైన కృషి జరుగుచున్నది. ఈ దృక్పథముతో మన ఉన్నత విద్యా ప్రణాళికలనుగూడ అమలు చేయవలసి యుండును. రేపు మన ఉక్కు, పరిశ్రమాగారాలు, అణుశక్తిప్రణాళికలు విద్యుచ్ఛక్తి ప్రణాళికలు చురుకుగా పనిని ప్రారంభించగలవు. ఈ పనుల నిర్వహించగల సమర్థులను సిద్ధము చేయవలసిన బాధ్యత ఉన్నతవిద్యా సంస్థల మీదకలదు. ఈ బాధ్యతను సక్రమముగా నెరవేర్చకపోయినయెడల మన ఉన్నతవిద్యా సంస్థలు తమ విధ్యుక్తధర్మమును విస్మరించినవి కాగలవు.

దేశసంపదలో ప్రధానమైనది మనుష్యసంపద. అందుకొరకే, దేశమంటే మట్టి కాదు, దేశమంటే మనుష్యులని మన కవీశ్వరుడు ఎన్నియో సంవత్సరాలక్రిందట యెలుగెత్తి చాటినారు. ఈ మనుష్యులలోదాగుకొని యున్న ప్రతిభ దేశాభ్యుదయముకొరకు ఉపయోగపడవలసి యుండును. ప్రతిభావంతులైన బాలబాలికలకు, ఉన్నత విద్యావకాశాలు నిరాకరింపబడి, సాధారణమైనతెలివితేటలు గలవారికి ఆఅవకాశాలు యిచ్చినందువలన, దేశానికి ఎంతయో నష్టము కలుగగలదు. ఈ నాడు సాంకేతికవిద్యా సంస్థలో, యీ విధముగా ప్రతిభావంతులైన వారికి ప్రవేశావకాశాలు నిరాకరింపబడుచున్నవి. ఇది దేశభవిష్యత్తుకు గొడ్డలి పెట్టని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈ ప్రమాదమును సకాలములో నివారించవలసి యుండును. డాక్టర్ శ్రీ మాలిగారు యీ సత్యమును గుర్తించి, సకాలములో చేసిన హెచ్చరిక గమనించదగి యున్నది.

భిలాయ్‌కర్మాగారానికి మరికొన్ని యంత్రాలు

స్వెర్డులోవస్క్, జనవరి 27

స్వెర్డులోవస్క్ యంత్ర నిర్మాతలు భిలాయికి మరికొన్ని యంత్రాలు పంపేరు. వీటిలో ముడి లోహాలను త్రవ్వితీయడానికి శక్తిమంతమైన రాక్ ఎక్స్‌ల్ వేటర్ యంత్రాలు, విద్యుత్ యంత్ర సామగ్రి, లోహ పారిశ్రామిక యంత్రాలు వున్నాయి.

యూరల్స్‌లోగల "యురాల్ మాష్" అనే భారీయంత్ర నిర్మాణ కర్మాగారం, భిలాయ్ ఇనుము ఉక్కు కర్మాగారానికి ప్రధానంగా యంత్రాలు సరఫరాచేసే కర్మాగారం. ఇదివరకే యీ సంస్థ శక్తిమంతమైన "1150" బ్లూమింగ్, రైల్, స్ట్రక్చరల్ స్టీల్, కంటిన్యువస్ రోలింగ్ మిల్లులను భారత దేశానికి పంపించింది. ఓడలలో భారత దేశానికి పంపడానికై ఒడెస్సా రేవుకు యీ పెద్ద పెద్ద యంత్రాలను తీసుకు వచ్చేందుకు అనేక రైలు బళ్ళు అవసరమయాయి. సుమారు 80,000 టన్నుల బరువుగల వివిధ యంత్రాలు యిదివరకే ఇండియాకు పంపబడ్డాయి.

నీటినిప్పుడు భిలాయ్ లో సోవియట్ ఇంజినీర్లు అమర్చుతున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు శపథం

నగరంలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలందు నాయకుల ఉద్బోధ

హైద్రాబాద్, జనవరి 27

జంట నగరాల్లో నిన్న రిపబ్లిక్ దినోత్సవం అత్యంతోత్సాహంతో ప్రతి సంస్థచేత ప్రతి ఇంటా జరుపబడింది. వాడవాడలా సమావేశాలు జరిగి నవను రిపబ్లిక్ ఉత్సవంనాడు ప్రజలు ప్రజాస్వామ్య పరిరక్షణకు శపథం తీసుకున్నారు. సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో గవర్నర్ శ్రీ భీమసేన సచార్ పతాక వందనంతో నగరంలో రిపబ్లిక్ ఉత్సవం ప్రారంభమైంది.

ఉదయం ప్రభాతఫేరీలు, భజనలు, జండావందనాలు జరిగాయి.

పెరేడ్ గ్రౌండ్స్‌లో రక్షణ దళాలకు చెందిన 20 విభాగాలు, రాష్ట్ర పోలీసు, ఎన్.సి.సి, ఫైర్ బ్రిగేడ్‌లు నిన్న ఉదయం పెరేడ్‌లో పాల్గొన్నాయి. గవర్నర్ శ్రీ భీమసేన సచార్ గౌరవవందనం స్వీకరించారు.

గాంధీ భవన్‌వద్ద కాంగ్రెస్ సేవాదళ వాలంటీర్ల గౌరవ వందనాన్ని పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి స్వీకరించారు.

ప్రతివార్డులోను కూడా రిపబ్లిక్ ఉత్సవాలు జరిగాయి, స్థానిక నాయకులు పతాకాన్ని ఎగురవేశారు. నగరంలో ప్రతి చౌరాస్తా అలంకరించబడింది. రాత్రికి నగరంలోని ప్రభుత్వ భవనాలు, ప్రయివేటు భవనాలు అనేకంకనువిందుగా ఎలక్ట్రిక్ లైట్లతో అలంకరించబడ్డాయి. దాదాపు దీపావళికన్న శోభాయమానంగా తయారైన జంట నగరాలందు ప్రజలు ఉత్సవాల్ని తిలకించి వినోదించారు.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ షెడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ వి. హనుమంతరావు పతాకం ఎగురవేశారు.

గవర్నర్ ఉద్బోధ

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన సచార్ పెరేడ్ గ్రౌండ్స్‌లో సైనిక వందనాన్ని స్వీకరిస్తూ కాళ్ళకింద గోతులుతవ్వే శక్తులనుండి దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి సిద్ధముగా ఉండాల్సిందిగా ఉద్బోధించారు. ఎట్టి అవరోధం లేకుండా ప్రజాస్వామ్యం మాయమైపోయిన పరిసర దేశాల స్థితిగతులు చూస్తే మనం చాల జాగ్రత్తగా ఉండాలని అనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం ఆసియాలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన దేశం ఒక్క భారతదేశమే కనుక ప్రపంచ శాంతి సాధన బాధ్యత భారతదేశానికి ఎక్కువగా కలదని గవర్నర్ తెలిపారు.

స్వార్థాన్ని, అశ్యాశను, అసహనాన్ని వదిలిపెట్టి ప్రజానీకం ప్రజాస్వామ్యస్ఫూర్తిని గ్రహించాలని గవర్నర్ శ్రీ సచార్ తెలియజేశారు. ప్రజాస్వామ్యం ఒక ప్రభుత్వ విధానం కన్న ముఖ్యంగా ఒక జీవన విధానం అనవచ్చు. భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని సుస్థిరం చేయడానికి ప్రజలు తమ దైనందిన జీవితంలో ఆ విధానాన్ని అమలు జరుపాలని గవర్నర్ కోరారు. ప్రజాస్వామ్యంవట్ల ప్రజల విశ్వాసాన్ని సుస్థిరం చేయాలి. ఈ విశ్వాసాన్ని కదలించి వేయగల ఏ చర్యనూ జరుగనీయకూడదు. ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే సుదృఢమైన నాయకత్వంతోపాటు చైతన్యవంతులైన ప్రజానీకం కూడ అవసరమని శ్రీ సచార్ హెచ్చరించారు.

ఈ గౌరవ వందన సమావేశానికి మంత్రులు, తదితర ప్రముఖులు హాజరయ్యారు.

పోలీసు పతక బహూకృతి

ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ సచార్ నెల్లూరు జిల్లాలో పోలీసు సబిన్‌స్పెక్టర్ శ్రీ రామిసెట్టి పెద్ద నరసింహానికి రాష్ట్రపతి బహుమతి పోలీసు పతకం అందజేశారు- 1957 నవంబరు నెలలో వరదల సందర్భంగా సూళ్లూరుపేటలో శ్రీ నరసింహం చూపిన సాహసానికి అభినందనపూర్వకంగా యీ పతకం బహూకరింపబడింది. అభినందనీయమైన సేవచేసినందుకుగాను హైద్రాబాద్ క్రయిమ్స్ శాఖ డి-ఎస్-పి శ్రీ నిప్పాణి నరసింహమూర్తికి, క్రయిమ్స్ బ్రాంచి పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. రామచంద్రన్‌కుకూడా పోలీసు పతకాలు బహూకరింపబడ్డాయి.

శ్రీ పిడతల రంగారెడ్డి ప్రసంగం

గాంధీభవన్‌లో సేవాదళ వాలంటీర్ల ర్యాలీలో ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి భారతదేశంసామ్యవాద మార్గంమీద ప్రగమిస్తున్నదనీ ప్రతిపౌరుడూ తనబాధ్యతలనుగుర్తించి లక్ష్యసాధనకై ఉత్సాహంతో కృషి చేయాలని ఉద్బోధించారు.

దేశ స్వాతంత్ర్య సాధనకై ప్రాణాహుతి కావించిన ఎందరో వీరుల సంస్మరణ దినంగా జాతిసేవకై జీవితాల్ని అంకితం చేయవలసిన తరుణంగా రిపబ్లిక్ దినోత్సవాల్ని పరిగణించాలని ఆయన కోరారు.

ఈ సమావేశానికికూడా మంత్రులు రాష్ట్ర కాంగ్రెసు ప్రముఖులు, ఇతర పెద్దలు పలువురు విచ్చేశారు.

కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో

కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరిగిన జండావందన సమావేశంలో శ్రీ వి. హనుమంతరావు ప్రసంగిస్తూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతిపౌరుడు తన బాధ్యతలను విధ్యుక్త ధర్మాలను నెరవేర్చాలనీ భారతదేశంలోప్రజాస్వామ్యం సన్నగిల్లమైపోయిందనీ అన్నారు. పరదేశ ప్రమాద సమయంలో ప్రజలు ప్రజాస్వామ్య పోరాటాన్ని జరిపితే ఆ పోరాటాన్ని బలపరచటానికి దేశంలో ప్రజాస్వామ్యాన్ని నిర్దుష్ట పరచడానికి దేశంలోని రాజకీయ పక్షాలన్నీ తమ బలాల్ని కలియగలిపి పనిచేయాలని ఆయన కోరారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా గవర్నర్ దంపతులు రాజభవన్‌లో విందు జరిపారు. మంత్రులు, హైకోర్టు జడ్జీలు, శాసనసభ్యులు, సైనికాధికారులు, పోలీసు అధికారులు ఇతర ప్రముఖులుఈవిందుకుహాజరయ్యారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలోకూడా రిపబ్లిక్ వేడుకలు జరిగాయి. బహిరంగ వేదికలు ఏర్పాటు చేయబడి వివిధ సాంస్కృతిక ప్రచార కార్యక్రమాలు నిర్వహింపబడ్డాయి.

నగరంలో రిపబ్లికు దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, జనవరి 26

రిపబ్లిక్ దినోత్సవ సందర్భములో నగరంలోని వివిధ సంస్థలు సమావేశాలు, వినోద ప్రదర్శనలు ఏర్పాటు చేసినవి.

సికింద్రాబాద్ న్యూ బోయిగూడలోని బర్లబాలయ్య దొడ్డి సమీపమున అభ్యుదయ యువజన సంఘ ద్వితీయ వార్షికోత్సవాలు శ్రీ వి. వి- గురుమూర్తి అధ్యక్షతలో సాయంత్రము 4 గంటలకు ప్రారంభమైనవి.

ఎలక్ట్రిసిటీ శాఖ నగర కార్యాలయాల ఉద్యోగులు సాయంత్రం 4-30గంటలకు సమావేశం జరిపారు. ఎలక్ట్రిసిటీ శాఖామంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు అధ్యక్షత వహించారు- శ్రీమతి రాధాబాయి నర్సింగరావు బహుమతిప్రదానంగావించారు-

మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ కార్పొరేటర్ల మధ్య ఫతేమైదాన్‌లో క్రాడు లాగే పోటీ జరిగింది శ్రీమతి లలితా సచార్ బహుమతి ప్రదానం గావించారు.

హన్మన్‌గంజ్ మండల కాంగ్రెసుచే జరపబడిన రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ఉదయం 7 గంటలకు శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు పతాకాన్ని ఎగురవేశారు- సాయంత్రం 4 గంటలకు ఇసామియాబజార్‌లోని కార్యాలయంవద్ద బహిరంగసభ జరిగింది-

పిల్లల రిక్రియేషన్ క్లబ్‌కు సాయంత్రం 4-30 గంటలకు శ్రీమతి ప్రేమలతా గుప్త ప్రారంభోత్సవం చేశారు.

రోటరీక్లబ్ రిపబ్లిక్ దినోత్సవసందర్భంగా 28వతేదీ రాత్రి 8 గంటలకు రిట్జిహోటల్‌లో విందు జరుపుతుంది. ముఖ్యమంత్రి అందు ప్రసంగిస్తారు-

సంస్కృత విద్య కేంద్ర కౌన్సిల్ యాజమాన్యంలో సంస్కృత పాఠశాలకు ఆసఫ్‌నగర్‌లో ఉదయం 9-15 గంటలకు హోం మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు-

బేగంపేట బస్తీయందు [పాత కర్వడిగిరి వెనుక] సికింద్రాబాదు జిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మడూరి నరసింహారావుచే పతాకోత్సవము జరుపబడెను.

సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె- ఎస్- నారాయణ [ఎం.ఎల్.ఏ] చే కార్యాలయము వద్ద 26-1-1959 సోమవారము ఉదయం 10-15 గంటలకు జండావందనము జరుపబడెను.

న్యూఢిల్లీలో

న్యూఢిల్లీ, జన 26

భారత రాజధాని నగరం ఈవేళ కడు ఆనందోత్సవాలతో హర్షధ్వానాలతో సైనిక కవాతు శబ్దాలతో, ఉత్సవసూచకమైన శతఘ్ని పేల్పులతో, జండావందనాలతో, అలంకరణలతో ఉప్పొంగి పోయింది. రాజపథంలో రిపబ్లికు విన్యాసాలను తిలకించడానికిఉదయంనుండిప్రజలుచేరారు- రాజపథమంతా నేలయీనినట్లయింది. సరిగా 9-30 గంటలకు రాష్ట్రపతిడా॥ రాజేంద్రప్రసాద్ వందనవేదికను చేరుకొని జాతీయ గీతాలాపన మధ్య త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు.

తరువాత సైనిక కవాతు ప్రదర్శనలు, రాష్ట్రాలకుప్రాతినిధ్యంవహిస్తూ సాంస్కృతిక టాబ్‌లూలు రెండున్నర మైళ్ళపొడవున రాజపథంలో నిర్వహింపబడ్డాయి. రాష్ట్రపతి వాటన్నింటిని తిలకించేముందుస్వర్గీయటక్కర్ కు ప్రథమతరగతి అశోకచక్ర (ఆయన సతీమణికి) అందజేశారు.

ప్రసంగాలు లేకుండా జరిగిన యీ రిపబ్లికు విన్యాసాలుచూసి లక్షలమంది ప్రజలు మధ్యాహ్నం వరకూ అలాగే హర్షధ్వానాలు చేస్తూ వీధుల్లో ఉండిపోయారు.

ఏర్ షో విన్యాసాలు కూడా జరిగాయి.

డ్యూకుఆఫ్ ఎడింబరో, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్, ఇతర ప్రముఖులు యీ విన్యాసాలను తిలకించారు.

నగరంలో పలుచోట్ల సాయంత్రం సభలు, విందులు, వినోదకార్యక్రమాలు జరిగాయి-

ఎలక్ట్రానికు సంగీత కేంద్రం

న్యూయార్క్, జన 27

ఎలక్ట్రానిక్ సంగీతాన్ని గురించే పరిశోధనలుచేసి, కొత్తబాణీలు రచించి సంస్థ ఒకదానిని నెలకొల్పే నిమిత్తం రాకీ ఫెల్లర్ ఫౌండేషన్ 1,76,000 డాలర్లు గ్రాంటుగా ఇచ్చిందని కొలంబియా, ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయాలు ఒక సమష్టి ప్రకటనలో తెలియచేసినవి. ఈ ధనంతో ఎలక్ట్రానిక్ పరికరాలు రూపొందించి తయారుచేయటం. సంగీత విద్యాంసులకు సాంకేతిక సహాయం చేయటం, ఎలక్ట్రానికు సంగీత పరిశోధన కార్యక్రమానికి కావలసిన కార్యకలాపాలూ నిర్వహిస్తారు. ఎలక్ట్రానికల్‌గా సృష్టించేదాన్ని ఎలక్ట్రానికు సంగీతం అంటారు.

దేశదుస్థితి నిర్మూలన కోసం మహోద్యమం

నిర్మించాల్సిన తరుణమిదేనని కొండపల్లి మండల కాంగ్రెసు సభలో మంత్రి శ్రీసంజీవయ్య ఉద్బోధ

(మా విలేఖరి)

ఖమ్మం, జనవరి 24

ఖమ్మం తాలూకా కొండపల్లి మండల కాంగ్రెసు సంఘం వార్షిక రాజకీయ మహాసభ చెర్వుమాధవరం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీజలగం వెంగళరావు అధ్యక్షతన జరుపబడింది. రాష్ట్ర కార్మికశాఖ స్థానిక స్వపరిపాలనమంత్రి శ్రీడి సంజీవయ్య రాజ్యసభ సభ్యులు శ్రీఎన్-నరోత్తమరెడ్డి దీనికి హాజరయ్యారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కొరుపోలు చిన వెంకటేశ్వరరావు అతిథులను పరిచయం చేశారు. మండల ప్రజల పక్షాన శ్రీ కె. జగన్నాథరావు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీ సంఘం, పాఠశాల సంరక్షక సంఘములపక్షానకూడా సన్మాన పత్రాలు సమర్పించబడ్డాయి. చెర్వుమాధవరం గౌడ సంఘం పక్షాన జిల్లా కాంగ్రెస్ సంఘానికి రు. 216/-విరాళం వాగ్దానం చేయబడింది.

"కాంగ్రెస్ సాధించనున్న నిర్మాణయుతమైన విప్లవానికి మండల కాంగ్రెసు సంఘాలు మూలంగా వుంటాయనీ దేశ దుస్థితిని దూరంచేయటానికి ఒక మహోద్యమ నిర్మాణం చేయవలసివుందనీ సోషలిస్టు వర్ధత సమాజ నిర్మాణం జరగందే పరిస్థితులు చక్కబడవనీ సోషలిజంఅంటే భయపడే వారికి కాంగ్రెసులో స్థానంలేదనీ అనేకులనుండి అనేక రకాలుగావచ్చే అవిస్పష్ట నినాదాలకు వంచితులు కారాద"నీ మంత్రి శ్రీసంజీవయ్య ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనలగురించి చాలా ఆరోపణలు వస్తున్నాయనీ ఉద్యోగులు బాధ్యతగలిగి పనులు నిర్వహించని పక్షంలో వారిపై నిర్దాక్షిణ్యంగా చర్యతీసుకోవలసిరాగలదని కూడా శ్రీ సంజీవయ్య హెచ్చరించారు.

శ్రీ జలగం వెంగళరావు తమ అధ్యక్షోపన్యాసంలో జిల్లాలో కాంగ్రెస్ పాగిస్తున్న నిర్మాణకార్యక్రమాలను వివరంగా తెలిపారు. ఇతర రాజకీయ పక్షాల వృథా నినాదాలకు మోసపోవటం జరగరాదని విజ్ఞప్తి చేశారు. దేశంలో జరుగుతున్న నిర్మాణ కార్యక్రమాలకు లేనిపోని అవరోధాలను కల్పించవద్దనీ, బాధ్యతలను గుర్తించి సక్రమంగా తమ విధులు నిర్వర్తించాలనీ ప్రభుత్వోద్యోగులకు మనవిచేస్తున్నామని శ్రీవెంగళరావు అన్నారు.

జిల్లా ప్రజలునిర్మాణ కార్యక్రమాలలో శ్రద్ధగా పాల్గొని జిల్లాను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుకుంటున్నారనీ ఇందుకు అభినందిస్తున్నామనీ శ్రీ నరోత్తమరెడ్డి అన్నారు. "నిర్మాణ కార్యక్రమ రంగంలో విభేదాలుండకూడదు. ప్రతికార్యకర్త ప్రతిపౌరుడు ప్రజాశాలను విజయవంతంచేసి ప్రజాస్వామ్యం స్థిరపరచడానికి తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని" ఆయన ఉద్బోధించారు.

అంతర్జాతీయ రాజకీయాలలో భారతదేశం నిర్వహిస్తున్న ప్రముఖ పాత్రనుగురించి శ్రీ నరోత్తమరెడ్డి మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తూ దేశ పునర్నిర్మాణ రంగంలో తనబాధ్యతను నిర్వహించినవారేనేడు "దేశ భక్తుడు" అని ఆయనఅన్నారు.

మహిళల అభివృద్ధినిగురించీ బాధ్యతలనుగురించీ శ్రీమతి లక్ష్మీశాంతమ్మ ప్రసంగించారు. స్త్రీలను కీలుబొమ్మలుగాచేసి కూర్చోబెట్టవద్దని పురుషులని హెచ్చరిస్తూవారిని దేశాభివృద్ధిలో తమ కర్తవ్యం నెరవేర్చవలసిందిగా కోరారు.

శాసన మండలి సభ్యులు శ్రీ యస్. సిద్దారెడ్డి ఉపన్యసిస్తూ అనంతమైన కృషి సాగుతేనే దేశ స్వరూపంమారిపోగలదన్నారు. పల్లెల్లోనిప్రశాంతతని చెడగొట్టడానికి కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారు. రెండవ పర్యాయం మళ్లీ ప్రజలలోపానికి గురి కావద్దని కమ్యూనిస్టులను హెచ్చరించారు.మధిర తాలూకా కమ్యూనిస్టులు గ్రామాలలోకలుషిత వాతావరణం ప్రవేశపెట్టి ప్రతిచిన్న సమస్యకూ తీవ్రమైన స్పర్థలు రేకెత్తుతున్నారనీ ఇది భరించరాని విషయమనీ శ్రీ సిద్దారెడ్డి తెలిపారు.

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకోట పున్నయ్య ప్రసంగిస్తూ హరిజనులపరిస్థితులను వివరించారు. హరిజనులని అవహేళనచేసుకునేవారు నిజంగా దేశశత్రువులనిశ్రీపున్నయ్య తెలిపారు.

ప్రజలంతా నిర్మాణ కార్యక్రమాలలో శ్రద్ధవహించి మండలాన్ని అభివృద్ధిచేసుకోవాలని శ్రీ కొలిపాక వెంటకకిషన్‌రావు బోధించారు.

మధ్యాహ్నం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశములో కార్యకర్తల విధులూ, ప్రస్తుత పరిస్థితులలో వారి బాధ్యతలనుగురించి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీహిరాలాల్ మోరియా ప్రసంగించారు.

బుర్ర కథ, వైజ్ఞానిక ప్రదర్శనాలు వాటికలూ నిర్వహించబడ్డాయి. శ్రీ చింతల రాములు కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

.....

ఉపాధ్యాయులకు అవార్డుల బహూకరణ

న్యూఢిల్లీ, జన 25

దేశపు వివిధ భాగాలనుండి విద్యారంగంలో ప్రతిభావంతంగా సేవ చేసిన ప్రాథమిక సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు ముప్పదిరెండుమందికి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు అవార్డుల బహూకరించారు.

విజ్ఞాన భవనంలో ఈ సందర్భముగా ఏర్పరచబడిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి ఉపాధ్యాయులప్రతిపత్తిని అభివృద్ధిపరచాలని, పూర్వపు రోజులలో గురువులకుగల స్థానాన్ని, గౌరవాన్ని వీరు అనుభవించేలా చేయాలని అన్నారు.

విస్తృత ప్రచారానం

లక్షరూపాయలు గెలుచుటకు
188 అవకాశములుగలవు

హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్ యొక్క ఒక రూపాయి టికెట్లు కొన్ని కొనండి.

టికెట్లు అమ్ముడుపబంట్లకు మొత్తము విలువ రు. 15,000 గల బహుమతులు మరియు అదనముగా మంచి కమీషను దొరుకును.

టికెట్లు స్థానిక ఏజంట్లనుండి లేక రాఫిల్ కమిటీ కార్యాలయం, స్టేట్ బస్, సైఫాబాద్. హైదరాబాద్-4 నుండి లభించును.

ఏజంట్లు టికెట్ పుస్తకములను కమిటీ కార్యాలయము నుండి లేక:- ముఖ్య కేంద్రములలోగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీల నుండి, ఆంధ్ర బ్యాంకులు మరియు కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ చిత్తూర్ నుండి పొందవచ్చును.

(Saba)

శ్రీ భుజంగరావైద్యశాల

శాస్త్రీయ ఆయుర్వేదౌషధములు తయారుచేయు సంస్థ

ప్రొప్రయిటర్సు:

'భిషక్ శిరోమణి' పొన్నాడ పేరయ్య & సన్స్

హెడ్డాఫీసు: తాళ్ళరేవు, తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్ర దేశమున ప్రప్రథమముగా స్థాపింపబడి అపారకృషితోను, కడు నిపుణతతోను ప్రతి ఔషధమును తయారుచేయుటలో పేరొంది అనేక వేల వైద్యుల అభిమానమునకు పాత్రురాలై ఆంధ్ర ప్రదేశ్ యందేగాక, భారతదేశమందలి అన్ని రాష్ట్రములందును, బర్మా, పెర్షియన్ గల్ఫు మున్నగు విదేశములందుగూడ తన శాస్త్రోక్త ఔషధములకు పేరుప్రఖ్యాతు లార్జించుకొన్నది. అనేక ఆయుర్వేద సమ్మేళనము (Exhibition) లందు ప్రదర్శింపబడిన మా ఔషధములు ఆయుర్వేద నిపుణులు పరీక్షించి బంగారు పతకములు, యోగ్యతా పత్రములను బహూకరించియున్నారు. కావలసిన ఔషధములకు వ్రాయుడు. కేటలాగు వైద్యులకే ఉచితము. 15 నయాపైసలు పంపినచో 1959 సంవత్సర కేలండరు ఇతర పూర్తి వివరములు ఉచితముగా పంపబడును.

త్వరపడి నేడే చూడండి!

Cecil B DeMille's

THE TEN COMMANDMENTS

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

Cima ఫోన్: 6555.

సిలోను ప్రధాని అభినందనలు

భారతీయులకు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా

కొలంబో, జనవరి 25

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా సిలోన్ ప్రధాని భండారు నాయకే భారతీయులకు వారి నాయకులకు రేడియో సిలోన్ ద్వారా అభినందనల తెలిపారు.

సిలోన్ ప్రధాని ఇట్టి సందేశాన్ని పంపడం ఇదే తొలిసారి. వీరు తొలుత సింహళం భాషలోను ఆ తర్వాత ఇంగ్లీషులోను మాట్లాడుతూ భారత దేశచరిత్ర పరికించిన ప్రపంచ నాగరికతకు అది ఎంతో సేవచేసినదని అవగతం కాగలదని శతాబ్దాలుగాగల ఇండియా-సిలోన్ స్నేహసంబంధాల ప్రస్తావించారు.

ప్రస్తుత ప్రపంచ వ్యవహారాలలో భారతదేశం తన పాత్రను సముజ్జ్వలంగా నిర్వహించాలని కోరారు.

.....

గేయకావ్యంగా రామాయణం

హైదరాబాద్, జన 27

సరస్వతీపుత్ర శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు 'కావ్యగానము 22 వ తేదీన కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో జరిగినది. శ్రీ కాళోజి నారాయణరావు [ఎం-ఎల్-సి] సభ కధ్యక్షత వహించినారు. శ్రీకృష్ణదేవరాయ భాషానిలయ కార్యదర్శి డాక్టరు బి. రామరాజు కవిని సభికులకు పరిచయముచేసి సన్మానము చేసినారు. వాల్మీకి రామాయణమును గేయకావ్యముగా [తెలుగు] తాను అనువదించిన సుందర కిష్కింధాకాండములనుండి అచ్చటచ్చట శ్రీ నారాయణాచార్యులవారు వినిపించినారు. తదుపరి శివకాండమునుండి కూడ కొంతభాగము చదివినారు.

...—

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ శిక్షణ శిబిరం

గుంటూరు, జన 27

ఈనెల 31వ తేదీన గుంటూరులోని పట్నం బజారునందుగల శ్రీ సరస్వతీ గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ శిక్షణ శిబిరం ప్రారంభమగును. అభ్యర్థులందరు 30 వ తేదీ రాత్రికిగాని, 31వ తేదీ ఉదయమునకు గాని చేరవలసినదిగా కోరబడుతున్నది.

అవ్వాసి విడుదలకు ఉత్తర్వు

ఆరునెలలకై పెరోల్‌పై మరికొందరి విడుదల

హైదరాబాద్, జనవరి 25

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షులు అబ్దుల్ వాహిద్ అవ్వాసిని రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా విడుదల చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

శ్రీ అవ్వాసి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద డిటెన్షన్‌లో ఉన్నారు. ఇదే సందర్భంగా ప్రభుత్వం పెరోల్‌పై ఆరు నెలలకొరకు 11 మంది రజాకార్ ఖైదీల విడుదలకు ఉత్తర్వు చేసినది. వీరి పేర్లు ఇవి:-

అమీర్ అబ్బాస్‌ఖాన్, మహ్మద్ ఇబ్రాహిం, షేక్ హుసేన్, మహ్మద్ అబ్దుల్ లతీఫ్, సయ్యద్ అబ్దుల్ ఖుద్దుస్, మహ్మద్ పాషా, మహ్మద్ ఖాసిం, మహ్మద్ సాహెబ్, షేక్ బుడన్, మహ్మద్ అబ్దుల్ గఫూర్, సయ్యద్ నాసర్ అలి.

—

కర్నూలు జిల్లాలో ఉత్తమ గ్రామం, గ్రామసేవకుడు

కర్నూలు, జన 27

కర్నూలు జిల్లాలో కృషినిబట్టి పర్ల గ్రామాన్ని ఉత్తమ గ్రామంగాను, పర్ల గ్రామ సేవకుడు శ్రీ యం. సదాశివయ్యను ఉత్తమ గ్రామ సేవకునిగాను నిర్ణేతల సంఘం నిశ్చయించింది ఈ సంఘానికి జిల్లా కలెక్టరు అధ్యక్షుడు; శ్రీయుతులు కర్నూలు జిల్లా వ్యవసాయశాఖాధికారి, యం.సుబ్బారెడ్డి [ఎం-ఎల్-ఎ] హెచ్.రాజలింగారెడ్డి [ఎం-ఎల్-ఎ] సభ్యులు. కర్నూలు జిల్లాకులో పర్ల, నంద్యాల జిల్లాకులో కానాల గ్రామాలను సభ్యులు జనవరి 18 19 తేదీలలో సందర్శించి అక్కడ జరిగిన కృషిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం చేశారు.

పర్ల గ్రామం జనాభా 2899 యిక్కడ రు 41,840 విలువగల అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగినవి. యిందులో రు 20449లు ప్రజల విరాళం. గ్రామీణ బ్యాంకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కంబళి నేత కార్మిక సంఘము గ్రామంలో వున్నాయి. ప్రాథమిక పాఠశాల, మాధ్యమిక పాఠశాలగా మార్చబడింది వీధులమీద బండలు పరిచారు. రైతులు నవీన వ్యవసాయ విధానాలను అనుసరిస్తున్నారు.

గ్రామస్థులలో అభివృద్ధికి సంబంధించిన పోటీలు పెట్టి ఉత్సాహపరచటానికి భారతప్రభుత్వ సమాజాభివృద్ధి శాఖవారు యీ పోటీలు నిర్వహిస్తున్నారు.

జనవరి 20వ తేదీ కర్నూలులో స్మాల్ సేవింగ్ పక్షోత్సవాలు ప్రారంభమైనవి. విద్యార్థులు, స్కౌట్లు, గైడ్లు, నినాదాలు వ్రాసిన అట్టలు పట్టుకొని ఊరేగింపుజరిపారు. పోలీసు బ్యాండు, 10 వాహనాలతో ఊరేగింపు పురవీధుల గుండా తిరిగింది. అనంతరం కలెక్టరు యితర అధికార్లు 12 జట్లుగా యింటింటికి తిరిగి వసూళ్ళు ప్రారంభించారు. డబ్బురూపంలో, వాగ్దానాల రూపంలోనూ రు 8200 వసూలైంది.

'చంద్రమండలానికి చేరుకోవడం సుసాధ్యం'

సోవియటు శాస్త్రజ్ఞుల అభిప్రాయం

మాస్కో, జన 27

రాకెట్‌ను చంద్ర మండలానికి తాకేట్లుపంపడం, అంతకంటే ముఖ్యమైన విషయం యేమిటంటే చంద్ర మండలానికి మానవుడిని పంపడం ప్రస్తుత సోవియటు విజ్ఞాన శాస్త్రవేత్తలకూ, ఇంజనీర్లకూ సాధ్యమైతీరుతాయని అంతర్జాతీయ ఖగోళ శాస్త్రజ్ఞుల సంఘం ఉపాధ్యక్షుడు బోరిస్ కరిన్ ఇక్కడ పాలిటెక్నికల్ మ్యూజియంలో మాట్లాడుతూ అన్నాడు-

కృత్రిమపు తోకచుక్కను సృష్టించడంవల్ల, అనగా నిర్దిష్టమైన ఒక స్థాయిలో రాకెటుచేత సోడియం మేఘాన్ని విడుదల చేయించడం వల్ల రోదసీనౌకలను పరిశీలించడానికి అనుకూల పరిస్థితులు యేర్పడుతాయని పదార్థవిజ్ఞానశాస్త్రవేత్తా గణితశాస్త్రజ్ఞుడూఅయిన అయోనిఫ్ షాక్లోవిస్కీ తెలియజేశారు కోట్లకొలదికిలోమీటర్ల దూరం పంపబడే కృత్రిమగ్రహాలను పరిశీలించడానికి యీ పద్ధతి చక్కని అవకాశాలను కల్పిస్తుంది.

ఎకడమీషియన్ అనతోలిదరోద్నిత్సిన్ మాట్లాడుతూ ఇప్పుడు రోదసీ యానానికేగాక, రోదసీవిజ్ఞానశాస్త్రానికిగూడా నూతనశకం ప్రారంభమవుతున్నదన్నారు. భూమండలంమీద అపురూపంగా ఉన్న మూలపదార్థాలను సేకరించేందుకు ఇతర గ్రహాలకు వెళ్ళడమనే భావం ఇప్పుడు విపరీతంగా ఉండవచ్చును. కాని త్వరలోనే యీ విషయం వాస్తవం కావచ్చును.

ప్రఖ్యాత సోవియటుఖగోళ శాస్త్రజ్ఞుడుప్రొఫెసర్ బోరిస్ వొరొన్‌త్సోవ్. వెల్యమినోవ్ చంద్రమండల యాత్రకుగల అవకాశాలనుగురించి ప్రసంగిస్తూ, చంద్రమండల ఉపరితలం యొక్క లక్షణాలనుగురించి పరంగావి పరిశోధనలను జరిపేవరకు అక్కడ మానవుడు అడుగుపెట్టడం ప్రమాదంతో కూడిన పనిగా ఉంటుందన్నారు. ఇంతవరకు చంద్రమండలంలోనివర్తిస్థితులనుగురించి మనకు తెలిసింది అతి స్వల్పమనికూడా తెలియజేశారాయన-

చెకోస్లొవాక్ పదార్థవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ జడ్నెక్ రాదలుమాట్లాడుతూ, సోవియటు విజ్ఞానశాస్త్రవేత్తలు రాకెట్లకు ఉపయోగించ వలసిన లోహం, ఇంధనాల సమస్యలను పరిష్కరించడమేగాక ఒకరోదసీ నౌకనికైనునుకూడా తయారు చేశారని చెప్పాడు.

.....

తూర్పు అమెరికా రాష్ట్రాల్లో వరదలు

23 మంది మృతి 22వేల మందికి నిరాశ్రయత

న్యూయార్క్, జన 27

తూర్పుఅమెరికా రాష్ట్రాలలో ఐదింట వరదలు సంభవించినందున 22వేలమంది నిరాశ్రయులు కావడమేకాక 23మంది చనిపోయినట్లు తెలిసింది. ఒక్క టిహెచో రాష్ట్రంలోనే మరణించినవారి సంఖ్య 30వరకు పెరగవచ్చు ననుకుంటున్నారు పెన్సిల్వేనియా, ఇండియానా, వర్జీనియా, న్యూయార్కు రాష్ట్రాలకు యీవరద కాకిడి తగిలింది. రెండు చర్చీలు, పాఠశాలలు, ఇతరభవనాలలో వరద బాధితులను చేర్చి రెడ్ క్రాస్‌వారు రోజుకు 6వేల మందికి అన్నపానీయాలు సమకూర్చుతున్నారు.

—

కాల్వనీటి వివాదం

ఇండియా ప్రతిపాదనను పాకిస్తాన్ త్రోసివేయ వచ్చునట

కరాచీ, జన 27

ఇండో పాకిస్తాన్ కాల్వనీటి వివాదానికి సరికొత్త భారత ప్రతిపాదనను పాకిస్తాన్ త్రోసిపుచ్చగలదని ఇక్కడి అభిజ్ఞవర్గాలు తెలియ జేస్తున్నాయి.

ప్రపంచబ్యాంకు అధ్యర్యాన ప్రస్తుతం చర్చలు వా షింగ్టన్‌లో జరుగుతున్నాయి.

—

పొదుపు ఉద్యమానికి ప్రయాణ భత్యం

కృష్ణాజిల్లా ప్లానింగ్ కమిటీ సభ్యుల నిర్ణయం

హైద్రాబాద్, జన 27

కృష్ణాజిల్లా ప్లానింగ్ మరియు అభివృద్ధికమిటీ అధికార అనధికార సభ్యులు జనవరి 21వ తేదీన జరిగిన సమావేశానికి తమకు వచ్చేప్రయాణ భత్యాన్ని చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంలో పెట్టుబడిపెట్టి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేశారు.

ఆ మొత్తంరు- 8,000వరకూఉంది.

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం, జనవరి 29

ఉ॥ 6-30 సుప్రభాత్ (క), 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 త్యాగరాజ పంచరత్న కీర్తనలు గోష్ఠిగానం(ఎ-క) (విజయవాడనుండి రిలే), 7-45సంగీత శిక్షణ 8-00అం-వా, 8-15హిం-వా, 8-30 త్యాగరాజ ఆరాధనోత్సవము [తిరువైయారు నుండి రిలే], 10-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 స్త్రీసంసార్ [ఉర్దూ] 1-00 కార్మికుల కార్యక్రమము, చిత్తరంజన్ రైల్వే కర్మాగారం రూపకము, 1-30 కవ్వాలి, నాత్ [క], 1-50 తె-వా, 2-00శాస్త్రీయసంగీత్ [క], 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాద్యసంగీతము (క), 3-00మాధ్యమికపాఠశాలవిద్యార్థులకు [విజయవాడనుండిరిలే], 3-30 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు. బడిలో నాటకశాల: రాజావిక్రమార్క నాటిక, 4-15 త్యాగరాజ ఉత్సవము [తిరువైయారు నుండి రిలే], 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ కార్యక్రమం 7-00 తె-వా, 7-15 హాస్యనాటిక [ఉర్దూ]. 7-30 వర్కటంపబడును, 7-45 త్యాగరాజ ఉత్సవము [తిరువైయారునుండి రిలే]. 8-30ఢిల్లీనుండి రేడియో న్యూస్‌రీల్, 8-40 త్యాగరాజ ఉత్సవము [తిరువైయారునుండి రిలే], 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము వ్రజ్లోద భక్తి విజయం [ఢిల్లీ నుండి రిలే]. 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 ప్రసార సమాప్తి.

30.86మీ (9730 కిలోసై)

మ॥ 12-30 పి.కుప్పుస్వామి: వయొలిన్, 1-00 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీత్ [క], 2-20 వి.ఎస్. లక్ష్మీ నారాయణ్, 2-50 హైద్రాబాద్ ఎ వలె, 4-15 హైద్రాబాద్ ఎ వలె,

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? గోవింద ఘటయాతరంగం, వ్యవసాయ గోష్ఠి: రైతు యువజన క్రీడా కేంద్రాలు చర్చ, వార్తావాహిని, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము నీవు-ప్రణాళిక, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 బృందగానము (ఎ-క) [విజయవాడనుండి రిలే], 9-30 మదరాసు ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 త్యాగరాజపంచరత్న కీర్తనలు గోష్ఠిగానం [ఎ-క], 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 త్యాగరాజ ఆరాధనోత్సవం [తిరువైయారునుండి రిలే]. 10-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎ ఐ ఆర్ వాద్యబృందము త్యాగరాజకీర్తన పంచరత్న కీర్తనలు, 1-00 కార్మికుల కార్యక్రమము [హైదరాబాద్ నుండి రిలే]. 1-30 అఖిలభారత నాటక కార్యక్రమము ప్రహ్లాద భక్తివిజయ ఉపోద్ఘాతము, త్యాగరాజ పంచరత్న కీర్తన-గోష్ఠిగానం [ఎ-క], 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వము, విధులు: సాంఘిక సంక్షేమము బాలకుల అభివృద్ధి ప్రసంగము రచన: ఎం. వెంకటేశ్వర్ రావు, సంస్కృత పాఠము ఆర్. నరసింహామూర్తి, 3-30 శోకతలు కోరిన పాటలు, 3-45ఉన్నతపాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండిరిలే) 4-15 త్యాగరాజ ఉత్సవము [తిరువైయార్ నుండి రిలే]. 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం నీవు-ప్రణాళిక, 7-30 త్యాగరాజ ఉత్సవము [తిరువైయారు నుండి రిలే], 8-30 ప్రత్యేక రేడియో వార్తావాహిని [ఢిల్లీనుండిరిలే], 8-40 త్యాగరాజ ఉత్సవము (తిరువైయారు నుండి రిలే), 9-00 అం-వా, 9-15 బృందగానం(ఎ-క). 9-30అఖిలభారత నాటక కార్యక్రమము. త్యాగరాజ ప్రహ్లాద భక్తివిజయం నిర్వహణ: మంగళంపల్లి బాలమురళీకృష్ణ, నిర్వాహకులు: లలితసంగీతశాఖ (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కవిరాజు పండితులు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్. ఉస్మాన్‌గంజ్ హైద్రాబాదు

ఫోన్ 4412.

హైద్రాబాదు, జనవరి 27

120 కేర్లు. వల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	59-0-0	59-8-0
సెంబర్లు కొ॥	54-4-0	56-0-0
సాంబర్లు పా॥	66-0-0	68-0-0
కొత్తసాంబార్లు	58-0-0	58-8-0
కూకలు	82-0-0	45-0-0
వరంగల్ సాం॥ పా॥	72-0-0	70-0-0
కందులుపెద్దవి కొ॥	71-8-0	72-8-0
కందులుచిన్నవి కొ॥	67-0-0	68-0-0
మినుములు	58-0-0	61-0-0
సెనగలు కొ॥	71-0-0	72-8-0
బెల్లం	42-0-0	50-0-0
పెనక్లు కొ॥	56-0-0	58-4-0
తెల్లజొన్నలు	40-0-0	43-0-0
పచ్చజొన్నలు	85-0-0	86-0-0
మిరపకాయలు	125-0-0	180-0-0
పసుపు	50-0-0	56-0-0
వుల్లిగడ్డ కొ॥	15-0-0	22-0-0
చింతపండు కొ॥	72-0-0	82-0-0
నల్ల పులువలు	86-0-0	88-0-0
తెల్లనువ్వులు	85-0-0	105-0-0
వడ్లలు	40-0-0	42-0-0
పెద్ద కందిపప్పు	93-0-0	95-0-0
చిన్న కందిపప్పు	85-0-0	88-0-0
సెనగపప్పు	87-0-0	90-0-0
పెసరపప్పు	84-0-0	90-0-0
మినుపపప్పు	78-0-0	82-0-0
లంకపిండి	76-0-0	79-0-0
ఆముదాలు	62-0-0	62-5-0
యెర్రనువ్వులు		88-0-0
యెర్రలొబ్బర్లు		58-0-0

12 కేర్లు

అల్లం	5-4-0	5-4-0
యెల్లిగడ్డ	7-0-0	9-0-0
వల్కునూనె	15-14-0	16-0-0
అలుగడ్డలు	8-10-0	8-12-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

...—

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైద్రాబాదు, జనవరి 27

బంగారం	116-12-0
ఆర్నోక్ ఫీపులు	117-4-0
నవరసు	78-8-0
వెండి 100 తు.	195-0-0
చిల్లర తు 1 కి	1-15-6

కలకత్తాలో కొట్లాట

ఒకరి మృతి, 60కి పైగా గాయాలు

కలకత్తా, జన 26

ఈవేళ ఇక్కడ రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా రెండువర్గాలకార్మికులమధ్య పోట్లాట సంభవించి నందున ఒకరుచనిపోయారు; మరో 60 మందికి పైగా గాయపడ్డారు. గాయపడిన వారిలో 12 మంది పోలీసులు కూడా ఉన్నారు.

పోలీసులు వచ్చి కొట్లాటను ఆపి ఉభయవర్గాలను చెదరగొట్టడానికి బాష్పవాయువు ప్రయోగించారు.

మీతియాబ్రుజ్ ప్రాంతంలో యీ కల్లోలంవల్ల శతఘ్నమే 144వ సెక్షన్ విధించబడింది. ఈ ప్రాంతం కిడ్డర్‌పూర్ డాక్స్‌కు సమీపంలో ఉంది.

హైద్రాబాద్‌కు రాక

మీ బాధా నివారణకొఱకు సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత దివ్యౌషధము

'నవరత్నకల్ప'

కనిపెట్టిన వారు

హైద్రాబాదు (తిరుగుప్రయాణంలో) నందు ప్రతి నెల 29 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 వరకు.

30 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5591) నందు

కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

గుండెజబ్బు, ఆజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లుకోడర్మా, బోడశాళ్లు ఉబ్బసము, మొలలు, అతిమరుపు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు "నవరత్నకల్ప" వాడండి.

Navaratna Kalpa Pharmacy
Julundur City (India)

పసందైన 12వ సంయుక్త వారము

విజయడంకా మ్రోగించుచున్న ఉత్తమసాంఘికచిత్రము

జయంతీవారి

పెళ్లినాటి ప్రమాణాలు

[తెలుగు]

తా:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, రమణారెడ్డి, యస్. వి. రంగారావు,

నిర్మాత దర్శకుడు:

కె. సి. రెడ్డి బి. ఎస్. సి (ఆనర్స్.)

దీపక్ మహల్ - హైద్రాబాద్.

రాజరాజేశ్వరి & అశోక్

వరంగల్. నిజామాబాద్.

(Cima) నవయుగ రిలీజ్.

8వ సంయుక్త వారము

"పెళ్ళంటే మీ అభిప్రాయం?" "పెళ్ళంటే పట్టాలా కట్టడంకాదు మనస్సులు కలవాలంటాను" "మనస్సులు కలవకపోతే శాశ్వతీసి అవతల పారవేయుమంటారా?"

"నీకు ఏడోపటనే పెళ్ళయింది. ఆనాడు కోపంకొద్దీ అమ్మ బలవంతాన లాగివేసినదీ మాంగల్యబలం. ఇది నీకు అగ్ని పరీక్ష"

"ఒకరికి అంకితమైనదానిని యినకొకరికి మనస్సుపలా యిస్తాను? ఈ పాపకూపంలో పడకుండా నిలబడగలనా నాయనమ్మా"

నాను ప్రేమిస్తున్నది తన భర్తేనని తెలియక, ప్రియుడు పరాయివాడనే భ్రమతో మనస్సు ఒక వైపూ, మాంగల్యం మరొకవైపూ లాగుతూఉంటే మధ్య నలిగిపోయిన

అన్నపూర్ణావారి

శీలవతి విచిత్రగాథ

మాంగల్యబలం

మహిళలకు మహోజ్వల సందేశమిచ్చేమహత్తర చిత్రం

చూడాలంటే

ప్యాలెస్ హైద్రాబాద్. | అజంతా సికింద్రాబాద్. | రామా వరంగల్.

నేడు సా॥ 2 ఆటలు; 6-0 మరియు 9-30 గం॥ (నవయుగ రిలీజ్) (Trupix)

రేపు సా॥ 2-30 నుండి గొప్ప విడుదల

శ్రీ మురళీ కృష్ణా ఫిల్మ్స్

* శ్రీకృష్ణ లీలలు *

[తెలుగు]

తా॥ నళినీజయవంత్, రాజ్‌కుమార్, ప్రేమ్‌అదీప్, ఎస్. ఎన్. త్రిపాఠి, లలితాపావర్.

ఒకే పర్యాయము:

సాగర్ & అలంకార్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

విజయ విడుదల

(Trupix)

అద్భుతమైన 4 వ సంయుక్త వారము

కె. ఎస్. ఫిల్మ్స్

చల్తీకానామ్ గాడి

తా॥ అశోక్‌కుమార్, మధుబాల, కిషోర్‌కుమార్, వీణా,

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Trupix) విజయవిడుదల.

ఇంపైన 7 వ వారం

పారిజాత పిక్చర్స్ వారి

ఫిర్ సుభహోగి

తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచట్నీస్, జగదీష్‌సేఠి,

రాయల్ టాకీస్- హైద్రాబాద్.

(Trupix) త్రి సినీ కార్పొరేషన్ విడుదల.

శోభనాచల పిక్చర్స్ వారి

"కీలుగుఱ్ఱం"

సాగర్ - హైద్రాబాద్.

(Trupix)

నటీ నటులకు శిక్షణ సంస్థ

నెలకొల్పాలనే సూచనకు ఉస్మానియా వైస్‌ఛాన్సలర్ శ్రీడి.ఎస్. రెడ్డి ఆమోదం

[మాస్టాఫ్ విలేఖరి]

హైదరాబాద్, జనవరి 27

రాష్ట్రంలో నాటక కళ అభివృద్ధికిమంచిఆధునిక నాటకాలు, అన్ని పరికరాలతోనున్న థియేటర్లు అవసరమని విద్యామంత్రి శ్రీ బులుసు ప్రభాకర పట్టాభి రామారావు మొన్న యిక్కడ అన్నారు.

మొన్న సాయింత్రం అమీర్‌పేటలోని సారథీ స్టూడియోలో జరిగిన ఉత్సవంలో నవమ అంతర కళాశాల ఆంధ్రాభ్యుదయోత్సవాల సందర్భముగా ఏర్పాటుచేయబడిన నాటకాల పోటీలో గెలుపొందిన వారికి బహుమతుల్ని పంచుతూ విద్యార్థులు పాఠాల్ని చదువుతూ పరీక్షలలో పాల్గొనడంతోపాటు నాటకాలలో నటించి పేరునంపాదించుకోవచ్చునని చెప్పారు. వారలాచేయడం చాలా ప్రయోజనకరమనీ, అది దేశానికి భాగ్యమనీ మంత్రి నుడివారు.

చాలామంది యిప్పటికీ యీలోకం నుండివెళ్ళిపోయినవారు వ్రాసినపాత నాటకాలనే వేస్తున్నారనీ, దీనిని బట్టి వారి నాటకాలకే ఎక్కువస్థానంఉందే మోననిపిస్తున్నదనీ మంత్రిఅన్నారు.

నాటక రంగంలో మన పురావైభవాన్ని మళ్లీ సంపాదించుకొనగలమనీ, ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరంలో నాటకరంగానికి అధికస్థానాన్ని సంపాదించగలమనీ ఆశిస్తున్నానని శ్రీపట్టాభి రామారావు అన్నారు.

సారథి రోలింగ్‌కప్ "పెళ్ళిచూపులు" అనే నాటకాన్ని ప్రదర్శించిన ప్రభుత్వ సాంకేతిక కళాశాలవారికివ్వబడింది- ఉత్తమ నటుడు శ్రీ పి. జెనర్జీకి ఉత్తమనటి కుమారి ఉమ [మహిళా కళాశాల] కు వెండికప్పులు బహూకరించబడినవి- ఇంకా కుమారి పి.అన్నపూర్ణాదేవి(రాజాబహదూర్ మహిళా కళాశాల), కుమారి సరోజినీదేవి, శ్రీప్రభాకర రెడ్డి [వైద్యకళాశాల]కు కూడా బహుమతులు లభించినవి.

పారథీస్టూడియోస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వై. రామకృష్ణప్రసాద్ అతిథుల్ని ఆహ్వానించారు.

సినీమా నటుడు శ్రీ కె. జగ్గయ్య ప్రసంగిస్తూ సినీమా రంగంలో యింత వరకూ ఎవ్వరూ తలపెట్టని యీపనిని తలపెట్టిన సారథీ స్టూడియోస్‌ను అభినందించారు- విద్యార్థులలోని నటనా ప్రతిభసాధారణంగా నాటకకళకు ఉపయోగం లేకుండా పోతున్నదన్నారు. సినీమాలు బాగుపడాలంటే ముందు నాటక రంగం అభివృద్ధిచెందాలి.నటన విషయమై నటీనటులకు శిక్షణయివ్వడానికిగాను దక్షిణ భారతంలో ఒక సంస్థను నెలకొల్పడం వాంఛనీయమనీ, యీవిషయమై ముందంజవేసి ఆంధ్ర ప్రభుత్వము పేరుతెచ్చుకోవాలనీ శ్రీ జగ్గయ్య సూచించారు.

అధ్యక్షతవహించిన ఉస్మానియా విశ్వ. విద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ డి.ఎస్. రెడ్డి శ్రీ జగ్గయ్య సూచనను బలపరుస్తూ ప్రభుత్వం, మంత్రుల సంగతి తనకు తెలుసునని, అందువలన ప్రభుత్వంగాక శ్రీ రామకృష్ణ ప్రసాద్ వంటివారు యిట్టికృషికి పూనుకోవాలనీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం తరపున అట్టి సంస్థను నెలకొల్పవచ్చునని అన్నారు-

శ్రీ కాపీ ధర్మారావు ప్రసంగిస్తూ సినీమా రంగానికీ, నాటకరంగానికీ ఎట్టి వైరుధ్యమూలేదన్నారు.

ఆసందర్భంలో అల్పాహార విందు కూడా జరిగింది- ఆర్థికమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి. సినీ నటి రాజసులోచన ప్రభృతులనేకులు హాజరైనవారిలో ఉన్నారు.

శ్రీ పృథ్వీ రాజ్‌కపూర్ గౌరవార్థం అల్పాహార విందు

ప్రస్తుతం నగరంలో నాటకాలు ప్రదర్శిస్తున్న ప్రముఖ నటుడు శ్రీ పృథ్వీరాజ్‌కపూర్ గౌరవార్థం ఆదివారం సాయింత్రం ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వారు బోటీ క్లబ్‌లో అల్పాహారవిందు ఏర్పాటు చేశారు- అకాడమీ కార్యదర్శి శ్రీ ఎల్-ఎన్- గుప్త అతిథులకు స్వాగతం చెప్పారు- మంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, పట్టాభి రామారావుగారలు, న్యాయశాఖ కార్యదర్శి శ్రీ డి- సూర్యనారాయణ స్వామి, పోలీసు కమీషనర్ శ్రీ విజయరంగం నాయుడు శ్రీ ఆరావముదు అయ్యంగార్ ప్రభృతి అధికార అనధికార ప్రముఖులు, నటులు పలువురు హాజరైనారు.

ఎగ్జిబిషన్ విందు

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఆదివారం రాత్రి ఎగ్జిబిషన్ సొసయిటీ వారు ఎగ్జిబిషన్ క్లబ్ - ఆవరణలో విందుచేశారు. ప్రభుత్వ సభ్యులు తదితర అధికార, అనధికార ప్రముఖులంతా హాజరైనారు-

అష్టావధాన సభ

హైదరాబాద్, జనవరి 27

"సౌత్ సర్కిల్ ఎ" హైగ్రేడ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖాధికారులు శ్రీ డి. వి. నారాయణ అధ్యక్షతన 28 వ తేదీనాడు అష్టావధాన కార్యక్రమం జరుపబడింది. శ్రీ బాల బ్రహ్మచారి "అష్టావధానము" జరిపిరి. శ్రీ టి. వి. నారాయణకవికి అర్ధనూట పదహార్లు బహుమతియొసంగిరి.

.....

త్వరలో రాష్ట్రస్థాయిలో సాంస్కృతిక ఉత్సవం

ఏర్పాటు చేయబడుతుందని మంత్రి పి బసవరాజు వెల్లడి

నల్లగొండ, జన 27

ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బసవరాజు యిక్కడ జిల్లాపాట, నాటక ప్రథమగోష్ఠికి అధ్యక్షత వహిస్తూదేశ అభివృద్ధిని కొలవడానికిఆర్థికాభ్యున్నతి ఒక్కటే కొలబద్ధకాదనీ, సాంస్కృతిక, శాస్త్ర అభివృద్ధికి జరిగిన కృషినికూడ పరిగణించాలనీ అన్నారు.

శాస్త్రీయ, సాంస్కృతిక రంగాలలో జరిగిన కృషిని ఏ దేశమూ నిర్లక్ష్యం చేయలేదని మంత్రి అన్నారు. ప్రజలు శాస్త్రవేత్తల్ని ప్రోత్సహించడం అవసరమనికూడ ఆయనన్నారు.

రాష్ట్ర స్థాయిలో త్వరలో సాంస్కృతిక ఉత్సవాన్ని జరిపే ప్రతిపాదన ఉన్నదనీ అందు వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొంటారనీ మంత్రి వెల్లడించారు-

కలక్టర్ శ్రీ భావణ కుమార్ మంత్రికి స్వాగతం చెప్పారు.

బోయిగూడలో సంఘ సంక్షేమ కేంద్రం

కార్మిక మంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 27

కార్మిక, స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నగరంలోని బోయిగూడ ముర్కిపేటలలో భారత సేవక సమాజ్ తెలంగాణ విభాగంవారు ఏర్పాటు చేసిన సంఘ సంక్షేమ కేంద్రం (పైలట్ పథకం)కు ప్రారంభోత్సవం చేస్తూ సంఘ సంక్షేమం విషయమై తలపెట్టే ఏ పథకం విషయంలోనైనా ముర్కిపేటల ప్రాంతానికి యితర ప్రాంతాలకంటే ప్రాధాన్యమునివ్వాలన్నారు.

ముర్కిపేటల్ని సందర్శించినప్పుడే దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్య లేమిటో ఎవరికైనా తెలుస్తాయని ఆయనన్నారు. ముర్కిపేటలలో నివశించేవారి పరిస్థితుల్ని బాగుపర్చడానికి తగినంత కృషి జరగాలని ఆయనన్నారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తూ భారత సేవక సమాజం యీ విషయంలో చాల కృషిచేసిందన్నారు. ఈ కేంద్రం సమకూర్చే సౌకర్యాల్ని వినియోగించుకోవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు-

మిషనరీ ఉత్సాహంతో తమ కృషిని కొనసాగించవలసిందిగా,ఆయన సంఘ సేవకులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల, మధ్య సానుభూతితో పనిచేయాలి,

ఈ కేంద్రంలో కార్మికులకు విశ్రాంతి గృహం ఒకటి ఉంటుంది.

కన్వీనర్ శ్రీ ఎస్. వి. జగన్నాథరావు ఆ కేంద్ర ఆశయాన్ని వివరించారు.

చైనా ఆర్థికాభ్యుదయం

రిపబ్లికు దినోత్సవంలో ప్రస్తావన

పెకింగ్, జనవరి 27

చైనా ఆర్థికాభ్యుదయం ఆశియా ఆఫ్రికాలకొక బెదరింపువలె తయారయినదనుకోవడంసి గ్గు చేటు అని చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ గతరాత్రి భారత రాయబార కార్యాలయంలో జరిగిన రిపబ్లికు దినోత్సవ సందర్భంగా ప్రసంగిస్తూఅన్నాడు.

ఆసియా ఆర్థికాభ్యుదయాన్ని విప్రచారపూరితం కావిస్తున్న సామ్రాజ్యవాదులను ఆయన విమర్శించారు.

తమ ఆర్థికాభ్యుదయాన్నే కాక ఆశియా-ఆఫ్రికా దేశాల అభ్యుదయాన్నికూడా చైనా కాంక్షిస్తున్నదని చెన్ యీ పేర్కొన్నాడు.

చైనాలోని భారత రాయబారి శ్రీ జి. పార్థసారథి టోస్టు ప్రతిపాదించారు. ఇండియా, చైనాల సమస్యా సామ్యాన్ని ఆయనపేర్కొని చైనా అభివృద్ధిని ఇండియా పరిశీలించాలని అన్నారు.

లేఖావళి

సిద్దిపేట కాలేజి దురవస్థ

ఆర్యా!

సిద్దిపేట, ఆర్ట్స్ అండ్ సైన్సుకళాశాల దురవస్థపై ప్రభుత్వము ప్రజలూ దృష్టి మరల్చవలెను. కాలేజి ప్రిన్స్‌పాలు 10న్నర లకు కాలేజి ప్రారంభమౌతే ఏ 12న్నర లకో వచ్చి ఒక గంటపనిచేసిమళ్ళీఐంటికిపోతూంటారు. కాలేజి ప్రొఫెసర్‌లను ఒక వేళ అలస్యముగా వచ్చినయెడల దూషిస్తారు. ప్రొఫెసర్‌లు విరామ సమయములలో తప్పకుండ కాలేజిలో ఉండవలెనని ఆజ్ఞఉంది కాలేజివని అని హైదరాబాద్ పట్టణమునకువెళ్ళి వచ్చుట తరుచు జరుగుతున్నది. 16వ జనవరి నాటినుండి 19వ తేది వరకు సెలవులు అనవసరముగా ఇవ్వబడినవి. ఇంతవరకు ప్రీ యూనివర్సిటీ క్లాసు పోర్షను చాల తక్కువగా అయినది. విరామ సమయములలో సెలవు రోజులలో అదనపు ప్రయివేటు క్లాసులు పెట్టిస్తున్నారు

సిద్దిపేట నియోజకవర్గపు శాసన సభ్యుడు ప్రభుత్వము కాలేజికై కేటాయించిన రూ. 25000ల నుండి రూ. 5000 లు తన స్వంత ఖర్చులకై వినియోగించుకొన్నారనీ ఇందుకు చెందిన దస్తావేజు మాయమైనదనీ ఒక వదంతి ప్రబలింది. కావున ప్రభుత్వము చర్య తీసుకోవలెను.

ఇట్లు

సి హెచ్. రామస్వామినాయుడు.

28-1-59

గ్రాడ్యుయేట్ టీచరు స్థితి!

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్‌కు పూర్వము తెలంగాణలో గ్రాడ్యుయేటు టీచరుకు 120-190 గ్రేడు లభించెడిది. ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత ప్రభుత్వమువారు అమలు జరుపుతున్న నూతన గ్రేడ్సు ప్రకారము అదే విద్యాయోగ్యతగల టీచరుకు రూ. 64 కనిష జీతమును మాత్రమే ఇచ్చుటకు నిర్ణయించబడినది. ఈ కనీస జీతము కేంద్ర ప్రభుత్వములోని చప్రాసివృత్తి సవలంబించితే చాలా మేలు అన్నట్లు తోస్తున్నది. తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభ శుభ సమయములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గ్రాడ్యుయేటు ఉపాధ్యాయుని జీవిత ప్రమాణమును ఒకసాధారణ చప్రాసి స్థాయికి తీసికొని వచ్చిన ఆంధ్రప్రదేశ్ "పే కమిటీ సభ్యులకు, దానిని ఆమోదించిన ప్రభుత్వమునకు" దన్యవాదములనర్పించు చున్నాము!

ఇట్లు

జి గోపాల్ రెడ్డి బి-ఎస్-సి,

టి. అహమ్మద్ బి-ఎ

మెదక్ ఎ-పి

.....

శ్రీతెన్నేటి విశ్వనాథము

హైదరాబాద్, జనవరి 27

మొన్న ఢిల్లీనుండి వచ్చిన భారత ప్రభుత్వ కంపెనీ లా కమిషన్ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం 29 వ తేదీన విమానంలో బొంబాయికి బయల్దేరి వెళ్ళగలరు.

రేపు ఉదయమే ఆయన నాగార్జున సాగర్‌కు బయలుదేరి వెళ్ళి రాత్రికి హైదరాబాద్ తిరిగివస్తారు-

నేటి ఉదయం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాలలో నూ, మధ్యాహ్నం హైకోర్టు బార్ అసోసియేషన్ సమావేశాలలోనూ ఆయన ప్రసంగించారు.

నిన్న ఉదయం రిపబ్లిక్ దినోత్సవ పెరేడ్‌ను తిలకించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, తదితర మంత్రులు కొందరిని కలుసుకొని మాట్లాడారు

—....

ఆబ్కారిబాకీదార్లసభ వాయిదా

వరంగల్, జన 27

ఆబ్కారి బకాయదార్ల సమావేశం జనవరి 30, 31 శుక్ర, శని వారాల్లో జరుపలేకపోతున్నందుకు విచారపడుచు మహాసభను ఫిబ్రవరి నెలకు వాయిదా వేస్తున్నామని ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ ఎం. మల్లేశం తెలుపుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆదేశానుసారంగా వారంరోజులు పాదయాత్రలుజరుగుచున్నందున యీ వాయిదా అవసరమైంది.

గవర్నర్, ముఖ్యమంత్రి జటుమధ్య క్రికెట్ ఆట డ్రా

హైదరాబాద్, జన 26

ఆంధ్రప్రదేశ్ అగ్రరాజకీయనాయకులు, పరిపాలకులు తమ దైనందిన వ్యవహారాలన్నింటిని కాస్సేపు పరిలిపెట్టి నిన్న రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ప్రత్యేకంగా క్రికెట్ ఆడారు-

గవర్నరు జట్టు (11 మంది), ఛీఫ్ మినిస్టర్ జట్టు (11 మంది) ల మధ్య పారితోషికాల ఆధ్వర్యాన యీ క్రికెట్ పోటీ జరిగింది. ఆట డ్రాతో ముగిసింది.

ఆటలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికే ఎక్కువ స్కోర్ లభించింది.

ఫతేమైదాన్‌లో జరిగిన యీక్రికెట్ ఆటను పకిలువురు ప్రముఖులు ప్రేక్షకులు తిలించి హర్షించారు. మొత్తం 90 నిముషాలపాటు ఆట జరిగింది. క్రికెట్ ఆడిన వారిలో ఇద్దరు స్త్రీలు వైజున్నీసా బేగం(ఎం-ఎల్-సి),శ్రీమతి సుశీలాదేవివర్మ (కౌన్సిలర్) కూడా ఉన్నారు.

నగర పోలీసు కమిషనర్ శ్రీ విజయరంగం ప్రత్యక్ష వ్యాఖ్యానగా వ్యవహరించారు.

.....

సైకిల్ పరుగు పోటీలు

నాలుగువేల మీటర్ల పరుగులో బాలయ్య గెలుపు

హైదరాబాద్, జన 27

బొంబాయిలో ఫిబ్రవరి 25 నుండి జరుగు నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలందు పాల్గొనుటకై హైదరాబాద్ టీము ఎంపికకు జరిపిన నాల్గువేల మీటర్ల సైకిల్ పరుగులో రైల్వే రిక్రియేషన్ క్లబ్‌కు చెందిన బి. బాలయ్య నెగ్గాడు- ఆరు నిముషాల 56.8 సెకండ్లలో నాలుగువేల మీటర్లదూరమును పూర్తిచేశాడు. సిద్ధు రెండవ వారుగాను, ముత్తి మూడవవానిగాను నెగ్గారు. నూరు మీటర్ల సైకిలింగ్‌లో దశరథరావు ప్రథమునిగా, సిద్ధు మరియు లారెన్స్ రెండవ మూడవ వానిగా వచ్చారు. స్త్రీల రెండువేల మీటర్ల పరుగులో మిస్ ప్రాజర్ మిస్ పాల్ లు వరుసగా ప్రథమ, ద్వితీయలుగా వచ్చారు.

.....

ఆంధ్రప్రదేశ్ ప్రైబ్యునలహా సంఘంలో శ్రీసి-సారపరెడ్డిస్థానే శ్రీ కునుగుల ఫింరెడ్డి [పాల్వంచ శాలూకా]ని సభ్యునిగా గవర్నర్ నియమించారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 21 వ మహాసభ

క్రెమ్లిన్ భవనంలో ప్రారంభం

మాస్కో, జనవరి 27

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 21వ కాంగ్రెసు అసాధారణ సమావేశం నేటి ఉదయం 10 గంటలకు క్రెమ్లిన్ భవనంలో ప్రారంభమైనది.

1956లో స్టాలిన్‌పై ధ్వజమెత్తిన తరువాత జరిగిన యీ మహాసభను కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రధాని అయిన కృశ్చేవ్ ప్రారంభించారు.

వార్తాసంస్థల విలేఖరులు యీ ప్రారంభోత్సవానికి హాజరైనారు. వర్కింగ్ సమావేశాలకుకూడ హాజరు కావచ్చునని వారికి చెప్పారు. లెనిన్ దినోత్సవానంతరం మొదటి సారిగా వాటికి హాజరవడానికి విలేఖరులకు అనుమతి యివ్వబడింది. అయితే వారు కృశ్చేవ్ ప్రసంగాన్ని వినవచ్చునో లేదో స్పష్టపరచబడలేదు.

70 కమ్యూనిస్టు మరియువర్కర్స్ పార్టీలనుండి వచ్చినవారు తదితరులు మొత్తం 1400 మంది ప్రతినిధులకు కృశ్చేవ్ స్వాగతం చెప్పారు-

కాంగ్రెసు తరువాత అధ్యక్షవర్గాన్ని, ముసాయిదా కమీషన్, క్రెడెంషియల్ కమీషన్‌ను ఎన్నుకొన్నది.

కాంగ్రెసు ఏకగ్రీవంగా తన ఎజెండానుఆమోదించినది- కృశ్చేవ్ ఆ తరువాత 1959-60 సంవత్సర సోవియట్ యూనియన్ ఆర్థికఅభివృద్ధిపై నివేదికను చదవడం ప్రారంభించారు. ఆయన చదవడానికి మైక్ దగ్గరకు రాగానే సుదీర్ఘ హర్షధ్వానాలు చేయబడినవి.

కృశ్చేవ్ తన ప్రసంగంలో సోవియట్ సప్తవర్ష ప్రణాళికాభివృద్ధికి చరిత్రలోనే సాటిలేదన్నారు.

1959-65 కు సోవియట్ యూనియన్ జాతీయ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నుల్ని పరిశీలించడానికై 21 వ కాంగ్రెసు సమావేశం జరుగుతున్నదన్నారు.

కార్మికుల ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధివిషయంకూడ చర్చించాలన్నారు. "సోషలిస్టు ప్రపంచం యింతకుముందెన్నడూ లేనంత బలంగా, ఐక్యంగా ఉన్నది."అని కృశ్చేవ్ ప్రకటించారు.

కమ్యూనిస్టుపార్టీ, దాని కేంద్ర కమిటీ పాత్రను ఆయన వివరించారు.

ప్రపంచంలోని తొలి స్పుత్నిక్‌ను రష్యా ప్రయోగించడం మన శాస్త్రవేత్తలు, ప్రజలు సాధించిన అద్వితీయ విజయమని కృశ్చేవ్ అన్నారు.

సోవియట్ రష్యా పారిశ్రామిక, సాంకేతిక స్థాయి ఎంతవరకూ పెరిగిందో యిది స్పష్టం చేస్తుంది.

ప్రపంచమంతా నవళకానికి నాంది అయిన యీవిజయాన్ని ప్రశంసించినదని కృశ్చేవ్ అనగానే ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు-

సోవియట్ ఆర్థికాభివృద్ధిమందంగా జరుగుతుందనుకొన్నవారి ఆశలు నిరాశలైనవి-

గత ఐదు సంవత్సరాలలో ఆహార గింజల ఉత్పత్తి అంతకుముందు ఐదు సంవత్సరాలకంటే 39 శాతం పెరిగింది. ఇది చాల జయప్రదమైనది.

1940 తరువాత ఫ్యాక్టరీ మరియు కార్యాలయ పనివారి ఆదాయాలు రెట్టింపయినవి.

సోవియట్ యూనియన్ అంతర్గత, అంతర్జాతీయ పరిస్థితి ముందుకంటె స్థిరంగా ఉన్నది. వివిధ రంగాలలో సోవియట్ పురోగమనం వలన జీవన స్థాయి తగినంతగా పెరిగింది. ప్రముఖ పెట్టుబడిదారి దేశాలను అందుకోడానికి ఉత్పత్తి పెరిగిపోతున్నది.

.....

రష్యన్ సబ్ మైరిన్‌లు

కైరో, జన 27

ఐక్య అరబ్ రిపబ్లిక్‌కై రష్యా నిర్మించి ఇచ్చిన సబ్ మైరిన్‌లు అలగ్జాండ్రియా రేవికి వచ్చాయి.

రిపబ్లిక్ దినాన గానసభ

హైదరాబాదు, జనవరి 27

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా నేమన ఆంధ్ర భాషానిలయంలో శ్రీ ఎం- శీతారామానుజాచార్యులుగారి పాటకచేరి జరిగినది. ప్రక్క వాద్యాలు కాకరవాయి వాస్తవ్యులు రామశాస్త్రిగారి తబలా, పేరి సుబ్బారావుగారి వయొలిన్ సమఉజ్జీగా ఉండటంవల్ల గానసభ చాలా రక్తికట్టినది- తొలుత శ్రీ వెంకటేశ్వరరావుగారు ఆచార్యులుగారిని సభకు పరిచయంచేశారు- కార్యదర్శి కొమ్మవరపు సుబ్బారావుగారి కృతజ్ఞతలతో కార్యక్రమం ముగిసినది-

వివాహానికి నిర్ణయం

హైదరాబాద్, జన 27

కీర్తిశేషులు అగు మచిలీపట్టణం నవాబు కుమారుడు నవాబు హసన్ అలిమిర్జా పెద్ద కొడుకుకు నిజాం మనుమరాలును ఇవ్వడానికి నిర్ణయింపబడినది-

ప్రకటన

శ్రీ మహమ్మద్ అస్గర్ అలీ, మహమ్మద్ అబ్దుల్ గనీ, శ్రీమతులు పాగాల్బీ, జైనబ్ బీ గారలకు గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్‌లోగల 2అంతస్తుల బంగ్లా నెం. B-1-825 నుండి 828 మరియు 827/1 నుండి 14 వరకుగలవాటిని బి. విఠలయ్య, బి. విఠల్ రావు, బి. శివరాజమ్మ మరియు బి. రుక్మిణీబాయిగారలు కొనుటకు నిశ్చయించి బయానా చెల్లించనైనది. కావున పైన పేర్కొనబడిన బంగ్లాకు ఎవరికైన ఏవిధమైన చట్టరీత్యా హక్కు వుండేయెడల 1959 ఫిబ్రవరి 10 తేదీలోపు దిగువవారికి తెలియచేయవలెను.

ఇట్లు

బి. విఠలయ్య,

ఇంటినెం. బి-1-828

గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-ద.

నేడే చూడండి!

అశ్వరాజ్ వారి

★ వినాయక చవితి ★

తా॥ ఎన్. టి. రామారావు, జమున, గుమ్మడి, కృష్ణకుమారి,

చిత్రా - సికింద్రాబాద్.

ఆటలు: 6-0 మరియు 9-30 గం.

(Cima) పూర్ణా విడుదల.

అణు ప్రయోగాల విరమణ ఒప్పందం

కుదుర్చుకోడానికి అమెరికా సిద్ధమేనని ప్రకటన

వాషింగ్‌టన్, జనవరి 26

అణుపరీక్షల అనిర్ణీత కాలానికి నిలిపివేయాలనే విషయమై ఒప్పందాన్ని కుదుర్చుకోడానికి అమెరికా సిద్ధమేనని విదేశాంగ శాఖ నేడు ప్రకటించినది. అయితే ఆ కంట్రోలువిధానం సంతృప్తికరంగా పనిచేస్తుందనే నమ్మకం తమకుండాలని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ప్రస్తుతం జెనీవాలో జరుగుతున్న చర్చల విజయం సోవియట్ వైఖరిపైనే ఆధారపడిఉంటుందని పేర్కొనబడింది.

.....

బంజారా సేవా సంఘం

హైదరాబాద్, జనవరి 27

ఆంధ్రప్రదేశ్ బంజారా సేవా సంఘ తృతీయ వార్షికోత్సవం వచ్చే మేనెలలో జరుగుతుంది.

రాష్ట్ర సంఘ కార్యవర్గం గుంటూరులో సమావేశమై ఈ నిర్ణయాన్ని గయికొన్నది

ప్రిన్స్‌ఫిలిప్ "ఇండియా 1958" సందర్శనం

న్యూఢిల్లీ, జన 26

డ్యూక్ ఆఫ్ ఎడింబరో ప్రిన్స్ ఫిలిప్స్ నేడు "ఇండియా 1958" ప్రదర్శనను సందర్శించారు. ప్రధాని నెహ్రూకూడా ఆయన వెంట ఉన్నారు. ఇరువురూ 90 నిముషాలపాటు ఎగ్జిబిషన్‌లో గడిపారు.

వారిద్దరూ ఓపెన్‌కారులో వెనుక భాగపు సీటుపైన కూర్చుండి ప్రజల అభినందనలకు కృతజ్ఞతలు తెలుపుతూ వెళ్తుంటే ఈ కారుకు దారిచేసి ప్రజలను ప్రక్కలకు మళ్ళించడం పోలీసులకు తలమున్కలైన పనిగా తయారైంది.

విద్యుచ్ఛక్తి-ఇరిగేషన్ స్టాల్లో ప్రధాని నెహ్రూ ప్రిన్స్‌ఫిలిప్‌కు వివిధ విషయాలు తెలియజేశారు. గ్రామ పరిశ్రమలు, ఖద్దరు పరిశ్రమల స్టాల్ డ్యూక్ ఎక్కువశ్రద్ధ చూపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

(1950 ఫర్లీ హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ XIX చట్టముక్రింద ఇండియాలో స్థాపింపబడి 1956 స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ చట్టము ప్రకారము పేరు మార్చి,పరిమితమైన ఋణముతో పెట్టుబడి ధనము రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాకు మార్చబడినది).

అనుమతి పొందిన పెట్టుబడి రూ. 1,00,00,000.

జారీచేయబడి, చెల్లించిన పెట్టుబడి రూ. 50,00,000.

భారతదేశ మంతటనుగల మా 49 కార్యాలయములు మరియు వాటి ప్రతినిధులద్వారా పూర్తి బ్యాంకింగ్ సర్వీసు నిర్వహించబడును.

ప్రధాన కార్యాలయము: హైదరాబాద్ [దక్కన్]

బొంబాయిలోని ఆఫీసులు

పోర్టుబ్రాంచి: న్యూ ఇండియా ఎస్యూరెన్సు బిల్డింగ్, మహాత్మాగాంధీరోడ్-పోర్టు బొంబాయి-1.

మాండ్విబ్రాంచి: 262-270, పద్మనాభవీధి, ఫోర్ట్ బాంబే, బొంబాయి-9.

మద్రాసు ఆఫీసు: 41 లింగిచెట్టి వీధి.

ఇతర కార్యాలయములు జాబితా.

ఆంధ్రప్రదేశ్: ఆదిలాబాద్, భువనగిరి, బోధన్, సిటిబ్రాంచి (పత్తర్‌గట్టి హైదరాబాద్), గద్వాల్, జడ్చర్ల, జగిత్యాల్, జనగాం, కరీంనగర్, ఖమ్మంమెట్, కొత్తగూడెం, మహబూబ్‌గంజ్ (హైదరాబాద్), మహబూబ్‌నగర్, మంచిర్యాల్, నాగార్జునసాగర్, నల్గొండ, నిజామాబాద్, నారాయణ్‌పేట, పెద్దపల్లి, సికింద్రాబాద్, సిర్పూర్ (కాగజ్‌నగర్), సుల్తాన్‌బజార్ (హైదరాబాద్), సూర్యాపేట, తాండూర్, వరంగల్, జహీరాబాద్, ఇండస్ట్రియల్ ఎస్టేట్-సనత్‌నగర్.

బొంబాయి రాష్ట్రము: ఔరంగాబాద్, ఖీడ్, ధర్మాబాద్, హింగోలి, జాల్నా, లాతూర్, మడ్‌వాత్, నాందెడ్, ఉస్మానాబాద్, పర్భని, పర్లీవైద్యనాథ్, సెలు, ఉద్గీర్, వైజపూర్.

మైసూరు రాష్ట్రము: బిదర్, గుల్బర్గా, కొప్‌బాల్, రాయచూర్, పాండ్, యాదగిరి.

అన్ని విధములైన విదేశీమారకపు వ్యాపారములు నిర్వహించబడును.

ఇతర సర్వీసుల వివరములు మరియు డిపాజిట్ రేట్ల వివరములు, బ్యాంక్ కార్యాలయమునుండి అయినా పొందవచ్చును.

30-1-59 శుక్రవారం సా॥ 2-30 నుండి

గొప్ప విడుదల

భారత మహిళాలోకమునకు వెలుగునిచ్చు

మహోజ్వల పౌరాణిక చిత్రము

శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్సు

సతీసుకన్య

(తెలుగు)

తా: కృష్ణకుమారి, అమర్‌నాథ్, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, మిక్కిలినేని, పద్మనాభం.

దర్శకత్వం: చంద్రమోహన్

సంగీతం: ఘంటసాల

రాజేశ్వర్ సికింద్రాబాద్. కమల్ హైదరాబాద్.

త్వరలో లక్ష్మి - వరంగల్.

మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

(Trupix)

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A. P.